PRGI RNI : TGTEL/25/A5065

vaartha sandhya

# వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు

vaarthasadhya@gmail.com epaper.vaarthasadhya.com

Published From : Rangareddy VOLUME : 01 Issue : 252 Wednesday, 2-09-2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

Hyderabad, Mahbubnagar, Medak, Nalgonda, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam, Bhadradri Kothagudem , Mahabubabad, Medchal--Malkajgiri, Yadadri Bhuvanagiri, Suryapet, Siddipet

విలేకరులు కావలెను!

మా వార్త సంధ్య పత్రిక మరియు CM NEWS TV టీవీ కోసం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
హైదరాబాద్ & అమరావతి
మరియు జిల్లాల వ్యాప్తంగా కావలెను.

CM NEWS For The People

విద్య, వైద్య, ఆరోగ్య, సామాజిక, రాజకీయ మరియు ప్రజా సమస్యలపై పరిశోధనాత్మక వార్తల సేకరణ కొరకు జిల్లా స్థాయి విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7396122101 vaarthasadhya@gmail.com
9951751662 epaper.vaarthasadhya.com

## హైడ్రా కమిషనర్‌కు హైకోర్టులో ఊరట



- రంగనాథ్‌ను తప్పించాలన్న గత ఆదేశాలపై స్టే
- 119 ఎకరాల ప్రభుత్వ భూముల వ్యవహారంలో కీలక పరిణామం
- డివిజన్ బెంచ్ ముందు హైడ్రా కమిషనర్ అప్పీల్
- రంగనాథ్ తరపున సీనియర్ న్యాయవాది రాజీవ్ శక్దర్ వాదనలు
- తదుపరి విచారణ నవంబర్ 3కు వాయిదా
- ప్రభుత్వ భూముల పరిరక్షణపై కొనసాగుతున్న న్యాయపోరాటం

సిటీబ్యూరో

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో జీఎల్ ఆర్ 243లో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భూముల పరిరక్షణ విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గతంలో ఈ కేసు విచారణలో భాగంగా హైడ్రా కమిషనర్ ను తప్పించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ మంగళవారం నిలిపివేసింది. సింగిల్ జడ్జి ఇచ్చిన

-మిగతా 2 లో



### గణేష్ ఉత్సవాలు సజావుగా


## నిర్వహించాలి

- అన్ని మండపాలకూ ఉచిత విద్యుత్.. 700 ప్రత్యేక బస్సులు
- ఉత్సవాల నిర్వహణకు శాఖల మధ్య సమన్వయం
- సింగిల్ యూజ్ ప్లాస్టిక్, డీజే వినియోగంపై నిషేధం
- పర్యావరణహితంగా మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలి
- హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధిలో పటిష్ట బందోబస్తు
- 24 గంటలూ పారిశుద్ధ్యం, వైద్య సేవలు అందుబాటులో ఉంచాలి
- నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు, లైఫ్‌బోట్లు సిద్ధం
- ఫిట్‌నెస్ ఉన్న ఆర్టీసీ బస్సులనే వినియోగించాలి
- మెట్రో సర్వీసుల వేళలు, ఫ్రీక్వెన్సీ పెంపు
- అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలి

-సిటీబ్యూరో

రాష్ట్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులూ సమన్వయంతో పనిచేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని గణేష్ మండపాలకూ ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని, మండపాల నిర్వాహకులు నిర్దేశిత విధానంలో దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాల్లో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్‌స్టిట్యూట్‌లో మంగళ వారం ఉన్నతస్థాయి సన్నాహక సమన్వయ సమావేశం జరిగింది.

-మిగతా 2 లో



02

### ఉక్రెయిన్‌పై రష్యా

## భీకర దాడి..

- డ్రోన్లు, మిస్సైళ్లతో విరుచుకుపడిన రష్యా
- 12 మంది మృతి.. మృతుల్లో ఒక భారతీయుడు
- కీవ్, ఒడెశాపై భారీగా దాడులు
- 200 వరకు డ్రోన్లు, మిస్సైళ్లతో విరుచుకుపడిన రష్యా
- 28 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్న దాడులు
- జనావాసాల్లో ధ్వంసమైన ఇళ్లు, అపార్ట్‌మెంట్లు
- క్షతగాత్రుల్లో చిన్నారులు కూడా
- విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం
- ఉక్రెయిన్‌కు ఆర్థిక సాయం అందించేందుకు ఈయూ సిద్ధం

### నీట్ నిరసనల కేసులు

# కొట్టివేత

విద్యార్థులు, యువతకు సుప్రీంకోర్టు భారీ ఊరట



- శాంతియుత నిరసనల్లో పాల్గొన్న వారిపై ఎఫ్ఐఆర్‌లు రద్దు
- ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు కీలక నిర్ణయం
- తీవ్ర నేరచరిత్ర ఉన్నవారిపై కేసులు కొనసాగింపు
- ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం
- మూడు నెలల్లోగా పరిహారం అందించాలని కేంద్రానికి ఆదేశం
- తీర్పును స్వాగతించిన నీట్ ఉద్యమ సంస్థలు
- సెప్టెంబర్ 5న తలపెట్టిన ఆందోళన విరమణ

న్యూఢిల్లీ

నీట్ యూజీ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థుల నిరసనలకు సంబంధించి నమోదైన ఎఫ్ఐఆర్‌లపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. శాంతియుతంగా నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులు, యువతపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేస్తూ వారికి చట్టపరమైన ఉపశమనం కల్పించింది. అయితే తీవ్ర నేరచరిత్ర ఉన్న వ్యక్తులు, నిరసనల

-మిగతా 2 లో



# కన్నీటిలో నేపాల్..

### విధ్వంసం నుంచి ఇంకా కోలుకోని నేపాల్

- వెయ్యి దాటిన మృతుల సంఖ్య
- గల్లంతైన వారు 4వేలకు పైమాటే..
- వేలాది మంది ఆచూకీ కోసం ఎదురుచూపులు
- శిథిలాల కిందే వేలాది ప్రాణాలు..
- కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

02

హిమాలయాల్లో విరుచుకుపడిన వరదలు నేపాల్‌ను శోకసంద్రంలో ముంచేశాయి. దేశంలో మృతుల సంఖ్య 987కు చేరగా, చైనాలో మరో 16 మంది ప్రాణాలు కోల్పోవడంతో ఈ విపత్తు బలుల సంఖ్య వెయ్యి దాటింది. నాలుగు వేల మందికిపైగా గల్లంతవడంతో వేలాది కుటుంబాలు ఆందోళనలో ఉన్నాయి. ఏడో రోజైనా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. శిథిలాలు, మట్టి, నీటితో నిండిపోయిన ప్రాంతాల్లో వేలాది మంది సిబ్బంది గాలింపు చేపడుతున్నారు. ముఖ్యంగా హైడ్రోపవర్ ప్రాజెక్టుల వద్ద వందలాది మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండవచ్చన్న అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వాతావరణ మార్పుల ప్రభావానికి ఈ విపత్తు మరో హెచ్చరికగా మారగా, గల్లంతైన వారి ఆచూకీ కోసం నేపాల్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా వేలాది కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి.



02

## మళ్లీ గ్యాస్ మంటలు

- కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలు పెంపు
- 19 కేజీల సిలిండర్‌పై రూ.9.50 పెరుగుదల
- 14.2 కేజీల గృహ వినియోగ సిలిండర్ ధరలో మార్పు లేదు
- సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త ధరలు

### వేటు ఎవరిపై..

# సీటు ఎవరికి?

కొండా సురేఖపై వీడని ఉత్కంఠ


- హస్తినకు మారిన రాష్ట్ర రాజకీయం
- కెసి వేణుగోపాల్‌తో గంటకు పైగా సీఎం రేవంత్‌రెడ్డి మంతనాలు
- అధిష్టానం ఆదేశంతో ఢిల్లీకి చేరుకున్న మంత్రి కొండా సురేఖ
- కొండా, చిన్నారెడ్డి ఉద్వాసనపై ఊహాగానాలు
- నామినేటెడ్ పోస్టుల భర్తీ, మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణపైనా చర్చ
- నేడు సీఎం, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో చర్చించనున్న కెసి

/హైదరాబాద్

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చిచ్చు, తదనంతరం కాంగ్రెస్‌లో నెలకొన్న రాజకీయం అనూహ్యంగా ఢిల్లీకి చేరింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌తో మంగళవారం సాయంత్రం గంటకుపైగా చర్చించారు. మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డితో కలిగిన తలనొప్పి, రాష్ట్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఆవశ్యకత, నామినేటెడ్ పోస్టులతో చర్చించారని సమాచారం. మంత్రి కొండా సురేఖ వివాదం కొత్తదేమీ కాదని గతంలోనూ రెండు పర్యాయాలు తలనొప్పి తెచ్చి పెట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయనకు చెప్పినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

-మిగతా 2 లో





### స్వదేశీ నినాదంతో


## ముందుకు సాగండి

- బంగారాన్ని అనవసరంగా కొనకండి
- డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి
- దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు
- దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం గర్వకారణం
- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు

న్యూఢిల్లీ,

భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని

-మిగతా 2 లో



02

### మా జీవనాధారాన్ని

## భారత్ ఆపేసింది..

- సింధు జలాల నిలిపివేతపై పాక్ ఆగ్రహం
- సింధు జలాల ఒప్పందంపై ముదురుతున్న వివాదం
- అంతర్జాతీయ వేదికలపై పాక్ గగ్గోలు
- నీటిని ఆయుధంగా వాడొద్దన్న షాబాజ్ షరీఫ్
- హేగ్ కోర్టు నిర్ణయాన్ని తిరస్కరించిన భారత్
- ఒప్పందాన్ని నిలిపివేసే నిర్ణయం కొనసాగుతుందన్న భారత్

# మళ్లీ గ్యాస్ మంటలు

**- కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలు పెంపు**
**- 19 కేజీల సిలిండర్‌పై రూ.9.50 పెరుగుదల**
**-- 14.2 కేజీల గృహ వినియోగ సిలిండర్ ధరలో మార్పు లేదు**
**- సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త ధరలు**



న్యూఢిల్లీ
నెల ప్రారంభంలోనే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌పై రూ.9.50 చొప్పున ధర పెంచాయి. దీంతో రెస్టారెంట్లు, హోటళ్లు, దాబాలు, బేకరీలు, స్వీట్ షాపులు, ఇతర వాణిజ్య సంస్థలపై ఇంధన వ్యయం కొంత మేర పెరగనుంది. కొత్త ధరల ప్రకారం.. ఢిల్లీలో 19 కేజీల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధర రూ.2,738 నుంచి రూ.2,747.50కి పెరిగింది. చెన్నైలో రూ.2,906గా ఉన్న ధర తాజాగా రూ.2,916.50కి చేరింది. ఇతర నగరాల్లో స్థానిక పన్నులు, ఇతర ఛార్జీల ఆధారంగా ధరల్లో స్వల్ప వ్యత్యాసాలు ఉండొచ్చని చెబుతున్నారు. కమర్షియల్ ఎల్పీజీ ధరలు పెరిగినప్పటికీ.. సాధారణ గృహ వినియోగదారులకు మాత్రం ఊరట లభించింది. 14.2 కేజీల డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్ ధరలో సెప్టెంబర్ 1 నుంచి ఎలాంటి మార్పు లేదు. తాజా ధర పెరుగుదల కేవలం వాణిజ్య సిలిండర్లకే వర్తిస్తుంది. దీంతో ఇంట్లో వంట కోసం గ్యాస్ ఉపయోగించే వినియోగదారులపై తక్షణంగా అదనపు భారం పడలేదు.
వ్యాపారాలపై ప్రభావం ఎంతంటే..
ఒక్కో సిలిండర్‌పై రూ.9.50 పెంపు పెద్ద మొత్తంగా కనిపించకపోయినా.. రోజుకు పలు సిలిండర్లు వాడే వ్యాపార సంస్థలకు నెలవారీగా అదనపు ఖర్చు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రెస్టారెంట్లు, హోటళ్లు, దాబాలు, బేకరీలు, స్వీట్ షాపులు వంటి సంస్థలు కమర్షియల్ ఎల్పీజీపై ఎక్కువగా ఆధారపడతాయి. ఇంధన ఖర్చులు పెరిగితే భవిష్యత్తులో ఆహారం, ఇతర సేవల ధరలపై కూడా కొంత ప్రభావం పడే అవకాశం ఉంది. నిజానికి 2026లో వాణిజ్య ఎల్పీజీ ధరల్లో పలుమార్లు ధరల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. ఆగస్టులో కమర్షియల్ సిలిండర్ ధరలు గణనీయంగా తగ్గగా.. అంతకుముందు జులైలోనూ ధర తగ్గింపు నమోదైంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్‌లో తాజాగా రూ.9.50 పెంపు జరిగింది. గత తగ్గింపులతో పోలిస్తే ఈసారి పెరుగుదల స్వల్పంగానే ఉన్నప్పటికీ.. వాణిజ్య వినియోగదారులపై అదనపు వ్యయభారం పడనుంది. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సాధారణంగా ప్రతి నెలా ఒకటో తేదీన ఎల్పీజీ ధరలను సమీక్షిస్తుంటాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు, విదేశీ మార్పిడి విలువ, ఇతర వ్యయాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ధరల్లో మార్పులు చేస్తాయి. అందుకే సిలిండర్ బుక్ చేసుకునే ముందు తమ నగరానికి వర్తించే తాజా ధరను వినియోగదారులు, వ్యాపార సంస్థలు పరిశీలించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తంగా సెప్టెంబర్ 1 నుంచి కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలు స్వల్పంగా పెరగ్గా.. గృహ వినియోగ ఎల్పీజీ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు లేకపోవడం సాధారణ వినియోగదారులకు ఊరటనిచ్చింది.

## స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

**మొదటి తరువాయి**

మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందని అన్నారు. దేశ ప్రజల పట్టుదల, శక్తిసామర్థ్యాలు గొప్పవని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నా భారత్ వృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. భారత దేశ ప్రగతిని ఇలాగే కొనసాగించాల్సిన అవసరం ఉందని కూడా ప్రధాని చెప్పారు. ఆత్మనిర్భరత సాధించడం అవసరమని మరోసారి చెప్పారు. స్వదేశీ వస్తువులకు దేశ ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోలు వద్దని అన్నారు. విదేశీ మారకనిల్వల పొదుపు కోసం భారత్‌లోనే వివాహాది శుభకార్యాలు జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్తాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు. దేశ ప్రజలకు అభినందనలు. 7.8? గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కోవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోందని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు. పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్ల పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉందని మోదీ పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని ప్రధాని అన్నారు.

## మా జీవనాధారాన్ని భారత్ ఆపేసింది..

**-సింధు జలాల నిలిపివేతపై పాక్ ఆగ్రహం**
**-సింధు జలాల ఒప్పందంపై ముదురుతున్న వివాదం**
**-అంతర్జాతీయ వేదికలపై పాక్ గగ్గోలు**
**-నీటిని ఆయుధంగా వాడొద్దన్న షెహబాజ్ షరీఫ్**
**-హేగ్ కోర్టు నిర్ణయాన్ని తిరస్కరించిన భారత్**
**-ఒప్పందాన్ని నిలిపివేసే నిర్ణయం కొనసాగుతుందన్న భారత్**
**-ఇరు దేశాల మధ్య మరింత పెరగనున్న దౌత్య ఉద్రిక్తతలు**



షాంఘై
భారత్--పాకిస్తాన్ మధ్య సింధు జలాల ఒప్పందంపై వివాదం మరింత ముదురుతోంది. సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంపై పాకిస్తాన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. ఈ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై పదేపదే ప్రస్తావిస్తున్న పాకిస్తాన్.. తాజాగా షాంఘై సహకార సంస్థ సదస్సులోనూ లేవనెత్తింది.
2026-27 సంవత్సరానికి ఎస్ సి ఓ అధ్యక్ష పదవిని పాకిస్తాన్ చేపట్టిన నేపథ్యంలో బిష్కెక్ లో జరిగిన ఎస్ సి ఓ దేశాధినేతల మండలి శిఖరాగ్ర సమావేశంలో పాకిస్తాన్ ప్రధాని షాబాజ్ షరీఫ్ మాట్లాడారు. నీరు ఈ ప్రాంతానికి జీవనాధారమని పేర్కొంటూ, దానిని ఎప్పుడూ ఆయుధంగా, ఒత్తిడి సాధనంగా లేదా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదని అన్నారు. ఉమ్మడి జల వనరులకు సంబంధించిన ఒప్పందాలు అంతర్జాతీయంగా కట్టుబడి ఉండే బాధ్యతలని షాబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. అలాంటి ఒప్పందాలను ఎలాంటి షరతులు లేకుండా తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. అయితే, పాకిస్తాన్ ఎదుర్కొంటున్న ఉగ్రవాద సమస్య, దానిపై తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయన తన ప్రసంగంలో ప్రస్తావించలేదు.
హేగ్ కోర్టు తీర్పు.. భారత్ తిరస్కరణసింధు జలాల ఒప్పందంపై ఆగస్టు 31న హేగ్ లోని కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ కీలక నిర్ణయం వెలువరించింది. 1960లో కుదిరిన సింధు జలాల ఒప్పందం అమల్లోనే ఉందని, భారత్ దాని బాధ్యతలను కొనసాగించాలని కోర్టు పేర్కొంది. అలాగే జమ్మూకాశ్మీర్ లోని రాట్లే జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి కొన్ని నిర్మాణ పనులను పరిమితం చేయాలని మధ్యంతర ఆదేశాలు ఇచ్చింది. అయితే ఈ తీర్పును భారత్ తీవ్రంగా తిరస్కరించింది. హేగ్ లోని ఈ కోర్టును తాము గుర్తించలేదని, అది చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేయబడిందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. భారత సార్వభౌమ నిర్ణయాలపై తీర్పు ఇచ్చే అధికారం ఆ కోర్టుకు లేదని పేర్కొంది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయం యథాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో పాకిస్తాన్ అంతర్జాతీయ వేదికలపై సింధు జలాల అంశాన్ని మరింత బలంగా ప్రస్తావిస్తోంది. మరోవైపు, భారత్ మాత్రం హేగ్ కోర్టు ఆదేశాలను అంగీకరించేది లేదని తేల్చి చెప్పింది. దీంతో సింధు జలాల ఒప్పందంపై ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# కన్నీటిలో నేపాల్..

**-- వెయ్యి దాటిన మృతుల సంఖ్య**
**-- గల్లంతైన వారు 4వేలకు పైమాటే..**
**-- వేలాది మంది ఆచూకీ కోసం ఎదురుచూపులు**
**-- శిథిలాల కిందే వేలాది ప్రాణాలు..**
**-- కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్**



**ఖాట్మండు:**
నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరద తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ జలప్రళయంలో మృతుల సంఖ్య 987కు చేరింది. చైనాలో మరో 16 మంది మరణించినట్లు సమాచారం. రెండు దేశాల్లో కలిపి మృతుల సంఖ్య 1,000 దాటింది. 4 వేలకు పైగా మంది ఇంకా కనిపించడం లేదని అధికారులు వెల్లడించారు. విపత్తు సంభవించి ఏడో రోజుకు చేరుకున్నప్పటికీ సహాయక, గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. తాత్కాలిక వంతెనలను నిర్మిస్తూ బాధిత్ ప్రాంతాలకు చేరుకునేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటివరకు 11,000 మందికి పైగా ప్రజలను రక్షించినట్లు సమాచారం. నేపాల్, భారత్, చైనా బృందాలకు చెందిన వేలాది మంది సిబ్బంది హెలికాప్టర్లు, డ్రోన్లు, భారీ యంత్రాలను ఉపయోగిస్తూ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. వరదల్లో తీవ్రంగా దెబ్బతిన్న హైడ్రోపవర్ ప్రాజెక్టులు ప్రస్తుతం రెస్క్యూ చర్యలకు ప్రధాన కేంద్రాలుగా మారాయి.
దాదాపు 900 మంది హైడ్రోపవర్ కార్మికులు గల్లంతయ్యారని, వారిలో సుమారు 500 మంది సొరంగాల్లో చిక్కుకుని ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. సొరంగాల్లోకి మట్టి, రాళ్లు, నీరు భారీగా చేరడంతో లోపలికి వెళ్లి గాలింపు చేపట్టడం అత్యంత ప్రమాదకరంగా మారింది. డ్రోన్లను ఉపయోగించి బాధితులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే సొరంగాలు మలుపులు, మట్టి, శిథిలాలతో నిండిపోవడంతో డ్రోన్లను లోపలికి పంపడం కూడా సాధ్యపడటం లేదు. కొందరు కార్మికులతో తొలుత సంబంధాలు ఏర్పడినప్పటికీ, ఆ తర్వాత వారి పరిస్థితిపై స్పష్టమైన సమాచారం లభించలేదని నివేదికలు చెబుతున్నాయి.
భారత సైన్యానికి చెందిన సాంకేతిక బృందాలు నేపాల్ సైన్యంతో కలిసి చిలొమే, లాంగ్‌టాంగ్ ప్రాంతాల్లోని సొరంగాల్లో గాలింపు చేపట్టాయి. హిమాలయ ప్రాంతంలో వాతావరణ మార్పుల ప్రభావాన్ని అంతర్జాతీయ సమాజం తీవ్రంగా పరిగణించాల్సిన అవసరాన్ని నేపాల్ ప్రధానమంత్రి బాలేంద్ర షా ప్రస్తావించారు. గల్లంతైన వారిలో విదేశీయులు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. నేపాల్ అధికారుల లెక్కల ప్రకారం గల్లంతైన వారిలో 583 మంది విదేశీయులు ఉన్నారు. తమ కుటుంబ సభ్యుల ఆచూకీ కోసం విదేశీ పౌరుల బంధువులు నేపాల్ అధికారులను సంప్రదిస్తున్నారు. మృతదేహాలను గుర్తించేందుకు డిఎన్ఎ నమూనాలు, ఫోటోలు వంటి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. వరదల్లో గల్లంతైన ఓ అమెరికా పౌరుడిని అధికారులు తాజాగా సంప్రదించగలిగారు. వరదల ప్రభావం నేపాల్ హైడ్రోపవర్ రంగాన్ని తీవ్రంగా పడింది. పలు విద్యుత్ కేంద్రాలు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు దెబ్బతినడంతో దేశ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో గణనీయమైన భాగం ప్రభావితమైంది. కొన్ని విద్యుత్ ఎగుమతులను నిలిపివేసి భారత్ నుండి విద్యుత్ దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# వేటు ఎవరిపై.. సీటు ఎవరికి?

**మొదటి తరువాయి**

పైగా జిల్లాలోనూ ఏ ఒక్క ఎమ్మెల్యేతోనూ, పార్టీ నాయకులతోనూ సఖ్యతతో ఉండడం లేదని, ఉమ్మడి వరంగల్ జిల్లా మొత్తం తన...
వేటు ఎవరికో..సీటు ఎవరికో?
కొండా దంపతులు ప్ర వర్తిస్తారని, ఇప్పుడు తాజాగా కుమార్తె కూడా జతకలిసారని ముఖ్యమంత్రి అన్నట్లు తెలిసింది. ఈ కీలకమైన అంశాలపై బుధవారం ఉదయం పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌తో, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చర్చిద్దామని కెసి వేణుగోపాల్ ముఖ్యమంత్రితో అన్నట్లు తెలిసింది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఉప ముఖ్యమం త్రి భట్టి విక్రమార్క బుధవారం ఢిల్లీ బయలుదేరి వెళ్ళనున్నారు. ఇదిలా ఉండగా పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు మంత్రి కొండా సురేఖ మంగళవారం ఢిల్లీకి చేరుకున్నారు. ఆమె వెళ్లిన విమానంలోనే అనుకోకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. మంగళవారం రాత్రి గంటలకు కెసి వేణుగోపాల్‌తో కొండా సురేఖ భేటీ కావాల్సి ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కెసి చర్చలు జరపడం, ఇంకా ఇతర షెడ్యూలుతో ఆయన బిజీగా ఉండడం వల్ల బుధవారం మధ్యాహ్నం కలవాలని ఆమెకు సమాచారం చేరవేసినట్లు తెలిసింది. నిజానికి కెసి వేణుగోపాల్‌కు అంతగా బిజీ షెడ్యూలు ఏమీ లేనప్పటికీ, బుధవారం మీనాక్షి నటరాజన్, మహేష్‌కుమార్ గౌడ్‌తో చర్చించిన తర్వాతే ఆమెకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని భావించినట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. దూకుడు తగ్గించాలని మంత్రి కొండా సురేఖకు పార్టీ అధిష్టానం నచ్చజెబుతుందా? లేక మంత్రి పదవికి రాజీనామా చేయిస్తారా?, ఆమె చేయనంటే ఉద్వాసన చెబుతూ గవర్నర్‌కు లేఖ పంపిస్తారా? వంటి ఊహాగానాలు కొనసాగుతున్నాయి. అయితే కొండా సురేఖ మాత్రం తనకేమీ కాదన్న ధీమాతో కనిపించారు. తన కుమార్తె చేసిన తప్పిదంతో తనకేమీ సంబంధం లేదన్న వాదనతోనే ఉన్నారు. కొండా సురేఖ, చిన్నారెడ్డి వివాదంపైనా కెసి వేణుగోపాల్ బుధవారం చర్చించనున్నారు. కాగా కొండా సురేఖ మాత్రం ఢిల్లీలో లాబీయింగ్‌కు సిద్ధపడ్డారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను, ఎఐసిసి ఇతర పెద్దలను కలిసి తన గోడు వినిపించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారని తెలిసింది.
జోరుగా పలువురి లాబీయింగ్
త్వరలో మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ జరుగుతుందన్న ప్రచారం నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ విజయశాంతి ఢిల్లీకి చేరుకుని పార్టీ పెద్దలను కలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ ఇటీవల ఢిల్లీలో పార్టీ ముఖ్యులను కలిసి మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరారని తెలిసింది. ఇక విజయశాంతి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాత్రం తమ ఇరువురికీ ఎన్నికల ముందు పార్టీ అధికారంలోకి రాగానే మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామన్న హామీ ఇచ్చారని చెబుతున్నారు. అసెంబ్లీ సమావేశాల తర్వాతే పునర్ వ్యవస్థీకరించవచ్చని, ఈలోగా కొండా సురేఖ వివాదానికి తెర పడాలని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.
42 నామినేటెడ్ పదవులపైనా నేడు చర్చ
రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్ల పదవులపైనా బుధవారం పార్టీ అధిష్టానంతో సిఎం, పిసిసి చీఫ్, ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, భట్టి విక్రమార్క చర్చించనున్నారు. సుమారు 42 కార్పొరేషన్ల నామినేటెడ్ పదవులపై చర్చించి అధిష్టానం నుంచి అనుమతి పొందే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇకపోతే ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇంకా గడువు ఉంది కాబట్టి అభ్యర్థుల ఎంపిక అంశం తర్వాత చర్చించవచ్చని తెలిసింది.

## గణేష్ ఉత్సవాలు సజావుగా నిర్వహించాలి

**మొదటి తరువాయి**

ఈ సందర్భంగా మంత్రి వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉత్సవాలను పర్యావరణహితంగా నిర్వహిం చాలని, మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహిం చాలని సూచిం చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్, డీజేల వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్టు స్పష్టం చేశారు.
పటిష్ట భద్రత -- ట్రాఫిక్ నియంత్రణ
హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. షీ టీమ్స్, యాంటీ-థెఫ్ట్ బృందాలతో నిరంతర నిఘా ఉంచాలని, శాంతిభద్రతలు, మత సామరస్యాన్ని కాపాడాలని మంత్రి చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ వాలంటీర్లను సిద్ధం చేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ, మున్సిపల్ అధికారులు 24 గంటలపాటు పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, రోడ్డు మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ, ఫాగింగ్, బయో టాయిలెట్లు, బేబీ పాండ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. కీలక ప్రాంతాల్లో 24 గంటల వైద్య శిబిరాలు, అంబులెన్సులు, డాక్టర్లు, మందులతో కూడిన వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో శిక్షణ పొందిన గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది, టూరిజం శాఖ లైఫ్‌బోట్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు.

## హైడ్రా కమిషనర్‌కు హైకోర్టులో ఊరట

**మొదటి తరువాయి**

తీర్పుపై హైడ్రా కమిషనర్ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసిన విషయం విదితమే. ఈ కేసు మంగళవారం విచారణకు వచ్చింది. హైడ్రా కమిషనర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ రాజీవ్ శక్దర్ సుదీర్ఘ వాదనలు వినిపించారు. అనంతరం డివిజన్ బెంచ్ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సస్పెండ్ చేసింది. తదుపరి విచారణను నవంబరు 3కు వాయిదా వేసింది.
కేసు పూర్వాపరాలు..
సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని జీఎల్ ఆర్ 243లో 119 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. బీ-2 భూములుగా పేర్కొన్న వీటిని ఆస్పత్రులు, పాఠశాలలు.. ఇలా రాష్ట్ర ప్రభుత్వ అవసరాల నిమిత్తం సికింద్రాబాద్ కంటోన్మెంట్ కేటాయించింది. వీటి హక్కుదారుగా రాష్ట్ర ప్రభుత్వం ఉండటమే కాకుండా, వాటి సంరక్షణ బాధ్యతలు కూడా తీసుకుంటుంది. జులై 18న తిరుమలగిరి -- అల్వాల్ ప్రాంతంలోని ఈ 119 ఎకరాల ప్రభుత్వ భూమికి హైడ్రా ఫెన్సింగ్ వేసింది. ఇది ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ డిఫెన్స్ ఎస్టేట్ అధికారులు కూడా ధ్రువీకరించారు. ఇందుకు సంబంధించిన కో ఆర్డినేట్స్, గూగుల్ ఎర్త్‌మీద క్లియర్‌గా మార్కు చేస్తూ కేఎంఎల్ ఫైల్ ఇచ్చారు.
3 కిలోమీటర్ల దూరం..
మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా అల్వాల్ మండలం లోతుకుంట సర్వే నంబరు 1, 2లో ఉన్న ప్రయివేటు భూములకు, 243 జీ ఎల్ ఆర్ నెంబరులో ఉన్న 119 ఎకరాల ప్రభుత్వ భూమికి మధ్య దూరం 3 కిలోమీటర్ల వరకూ ఉందని హైడ్రా చెబుతూ వస్తోంది. లోతుకుంట సర్వే నంబరు 1, 2 లో అనుమతులు తెచ్చుకుని జీఎల్ ఆర్ నెంబర్ 243లోని ప్రభుత్వ భూమిలో శాంతశ్రీరాం కనస్ట్రక్షన్స్ నిర్మాణాలు చేపడుతోంది. ప్రభుత్వ భూమిని తమదిగా చెబుతూ హైకోర్టును ఆశ్రయించడమే కాకుండా కంటెంప్ట్ కేసు కూడా హైడ్రాపై వేసింది. వ్యక్తిగతంగా హైడ్రా కమిషనర్‌పై కూడా కంటెంప్ట్ కేసు వేసింది. ఈ కేసు విచారణలో హైకోర్టు సింగిల్ జడ్జి పలు వ్యాఖ్యలు చేయడమే కాకుండా.. హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి ఏవీ రంగనాథ్ ను తప్పించి, ఆ స్థానంలో మరొకరిని నిమించాలంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఈ ఆదేశాలను హైకోర్టు డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది.


## నీట్ నిరసనల కేసులు కొట్టివేత

**మొదటి తరువాయి**

సమయంలో తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిపై విచారణ మాత్రం కొనసాగాలని స్పష్టం చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యాబాగ్చీ, జస్టిస్ వి మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించిన సుప్రీంకోర్టు.. విద్యార్థుల భవిష్యత్తును ఒక్క ఎఫ్ఐఆర్ ఆధారంగా దెబ్బతీయకూడదని అభిప్రాయపడింది. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన వ్యక్తీకరణ హక్కు ఒక రాజ్యాంగబద్ధమైన హక్కు అని, నిరసనల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ నేరస్థులుగా చూడడం సరైన విధానం కాదని కోర్టు పేర్కొంది. అయితే ఈ ఉపశమనం అందరికీ వర్తించదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇప్పటికే హత్య, అత్యాచారం, హింసాత్మక దాడులు, ఆస్తుల ధ్వంసం వంటి తీవ్రమైన కేసుల్లో నేరచరిత్ర ఉన్నవారు, నిరసనల సందర్భంగా అలాంటి నేరాలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం విచారణ కొనసాగాలని ఆదేశించింది. అలాంటి వ్యక్తులపై ప్రత్యేక ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టేందుకు అనుమతి ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టులో విద్యార్థులపై నమోదైన కేసులను కొనసాగించే ఉద్దేశం లేదని తెలిపింది. అయితే తీవ్రమైన నేరచరిత్ర ఉన్నవారిపై మినహాయింపు ఉండాలని కోరగా, సుప్రీంకోర్టు కూడా అదే దిశగా నిర్ణయం తీసుకుంది. ఈ తీర్పు విద్యార్థులకు లభించిన ముఖ్యమైన న్యాయ విజయమని నీట్ ఉద్యమానికి మద్దతు తెలిపిన సంస్థలు పేర్కొన్నాయి.
5న నిరసనలు విరమణ : సీజేపీ
నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై ఈ నెల 5వ తేదీన ఢిల్లీలో నిర్వహించాలని ప్రకటించిన నిరసన ర్యాలీని విరమించుకుంటున్నట్లు సీజేపీ ప్రకటించింది. సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు, కోర్టు జారీ చేసిన తాజా ఆదేశాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ సహ-కన్వీనర్ సౌరవ్ దాస్ ధర్మాసనానికి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కోర్టుకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తుందని ఆశిస్తున్నామని, అమలు ప్రక్రియను నిశితంగా గమనిస్తామని సంస్థ పేర్కొంది. వాస్తవానికి ఉపాధ్యాయ దినోత్సవమైన సెప్టెంబర్ 5న ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీసు ప్రధాన కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించాలని సీజేపీ ముందుగా ప్రకటించింది. నీట్ పరీక్ష రద్దు తర్వాత ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలు, జులై నెలలో జరిగిన నిరసనల్లో పోలీసుల చర్యలకు గురైన వారు ఈ ర్యాలీలో పాల్గొనాల్సి ఉందని సంస్థ తెలిపింది. అయితే తాజా న్యాయ, ప్రభుత్వ పరిణామాలతో ఆ కార్యక్రమాన్ని రద్దు చేసింది.

## ఉక్రెయిన్‌పై డ్రోన్లు, మిస్సైళ్లతో రష్యా దాడులు..

**12 మంది మృతి.. మృతుల్లో ఒక భారతీయుడు**



రష్యా-ఉక్రెయిన్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ఇరు దేశాలు పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. తాజాగా ఉక్రెయిన్‌పై రష్యా భారీ దాడికి దిగింది. రాజధాని కీవ్‌తోపాటు ఒడెశాపై డ్రోన్లు, మిస్సైళ్లతో విరుచుకుపడింది. ఈ ఘటనలో 12 మంది మరణించినట్లు సమాచారం. మృతుల్లో ఒక భారతీయుడు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అతడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.తాజా దాడులపై ఉక్రెయిన్ ప్రకటన చేసింది. దీని ప్రకారం.. సోమవారం రాత్రి నుంచి మంగళవారం వరకు ఉక్రెయిన్‌లోని 28 స్థావరాలపై రష్యా దాడి చేసింది. 200 వరకు డ్రోన్లు, మిస్సైళ్లతో దాడి చేసింది. కీవ్‌తోపాటు ఒడెశా ప్రాంతంపై బాలిస్టిక్ మిస్సైల్స్, క్రూయిజ్ మిస్సైల్స్, యాంటీ రాడార్ మిస్సైళ్లతో దాడికి పాల్పడింది. ఈ దాడుల కారణంగా ఉక్రెయిన్‌లో 12 మంది మరణించారు. మరికొందరు గాయపడ్డారు. క్షతగాత్రుల్లో పిల్లలు కూడా ఉన్నారు. జనావాసాలపై ఈ దాడులు జరిగాయి. అనేక ఇండ్లు, అపార్ట్‌మెంట్లు ధ్వంసమయ్యాయి.

# బిఆర్ఎస్ రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వస్తుంది




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 2.**
: రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారం రావడం ఖాయమని చానిక్ స్ట్రాటజీ పొలిటికల్ సర్వే ద్వారా వెల్లడవుతుందని దాని ఎండి చాణిక్య ముఖేష్ తెలియజేశారు మంగళవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారని ఆయన చెప్పారు యువత ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని ఆయన చెప్పారు119 నియోజకవర్గాలలో పూర్తిగా సర్వే చేసి నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉందనే విషయాన్ని తెలియజేయడం ఉన్నామని ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో 1000 రోజుల్లో పాలన గురించి సర్వే ఇచ్చారని ఈ ప్రభావం ఎక్కువగా ఉండదని తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వానికి అనుకూలంగా ఉందని ఆయన జోష్యం చెప్పారు బిజెపి పాలనపై ప్రజలకు నమ్మకం సరిగా లేదని, రాష్ట్రంలో అధికారంలోకి రావడం కష్టమని ఆయన తెలిపారు నిరుద్యోగ సమస్య పేరకపోయిందని ఏ ప్రభుత్వాల మీద యువతకు నమ్మకం సరిగా లేదని ఆయన తెలియజేశారు హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని మేడ్చల్ మల్కాజ్గిరి లో మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన తెలియజేశారు

**ప్రతికూల అంశాలు:-**

. ఇచ్చిన హామీలను అమలుచేయకుండా ఉండటం లో ప్రజల అసంతృప్తిలో ఉన్నారని

. నిరుద్యాగ భృతి పై యువత ఆందోళనలో ఉన్నారని,

. రైతులలో రైతు బంధు పథకం అమలు కాక రైతులు ఆందోళన ఉన్నారని ఆయన తెలిపారు అనుకూల అంశాలు:-

మహిళలకు ఉచిత బస్సు పాసు,

. ఇందిర్మమ ఇళ్లు, పేద ప్రజలకు సన్నబియ్యం,

ప్రజల్లో మార్పు కొంతవరకు ఈ పథకాలు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు ఉత్తంకుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు ప్రయోగంలో నమ్మకాన్ని నిలబెట్టుకుంటారని ఆయన చెప్పారు ముఖ్యమంత్రి ఏడో స్థానంలో ఉన్నారని కెసిఆర్ కు రెండు స్థానంలో ఉండి అధికారంలోకి వస్తారని ఆయన జోష్యం చెప్పారు

# పెన్షన్ హక్కుపై ఉద్యోగుల సమరభేరి. నల్లబ్యాడ్జీలతో నిరసన!

**-పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి..**

**- కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి:**

**-టీటీడబ్ల్యూయూఆర్జేసీ సింగరేణి ఉద్యోగులు**



**సింగరేణి ప్రతినిధి , సెప్టెంబర్ 1(వార్త సంధ్య )**
పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తూ పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా టీటీడబ్ల్యూయూఆర్జేసీ, సింగరేణి ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.
ఉద్యోగుల పెన్షన్ హక్కును దెబ్బతీసే కొత్త పెన్షన్ విధానం ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం ను వెంటనే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేసిన ఉద్యోగులు.. పెన్షన్ హక్కు సాధించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.
ఉద్యోగుల పదవీ విరమణ అనంతర జీవితానికి పెన్షన్ భద్రత ఎంతో అవసరమని, ఉద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొని తమ నిరసనను తెలియజేశారు. "పెన్షన్ హక్కు సాధించే వరకు పోరాటం ఆగదు.. ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి!" అంటూ నినాదాలు చేశారు.

# రంగనాథ్ కి హృదయపూర్వక అభినందనలు!



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 2. :**
సింగిల్ బెంచ్ తీర్పు సస్పెండ్ కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నాము.
న్యాయం, నిజాయితీ, ప్రజాసేవ పట్ల మీ అంకితభావానికి ఇది మరింత బలాన్నిస్తుంది.
మీ సేవలు నిరంతరం కొనసాగాలని కోరుకుంటూ...
హృదయపూర్వక అభినందనలు
అన్నే సత్యనారాయణ
చెప్పారు.

# మాలల ఛలో సెక్రటేరియట్ ఉద్రిక్తత






**రోస్టర్ ను సవరించాలని, విద్యా, ఉద్యోగ అవకాశాలలో జివో 99 వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని, ధర్నా జరిగింది హైదరాబాద్ సిటీ ప్రతినిధి**

**(వార్త సంధ్య)సెప్టెంబర్ 2.**
తక్షణమే రద్దు చేయాలని రాష్టర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపుతో భారీగా తరలివచ్చిన మాలలు నిర్భందాలను చేదించుకొని సెక్రటేరియట్ ను ముట్టఢించిన వైనం
రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టు ల పర్వం పోలీసుల తోపులటలో జాతీయ అధికార ప్రతినిధి దార సత్యం కు తీవ్ర గాయం, హాస్పిటల్ కు తరలింపు
రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పై పోలీసుల దాడి అస్వస్థత కు గురి
ఈరోజు ఉదయం నుండి గ్రూపులుగా సెక్రటేరియట్ వద్ద అరెస్టు లు హైదరాబాద్ వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలింపు.
సికింద్రాబాద్ ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు రాష్ట్ర అధ్యక్షులు, వారి బృందం తరలింపు.
రేవంత్ రెడ్డి అహంకార దోరణితో తన గొయ్యి తానే తీసుకుంటున్నాడు
మాలలపై కక్ష్య సాదింపు ఎందుకు?
రోస్టర్ ని సవరించి, మాలలకు ఇరవై లోపు రెండు పాయింట్స్ కేటాయించాలి
జివో నంబర్ 99 రద్దు చేయాలని డిమాండ్
పోలీసులు గుండాల్లా వ్యవహరించారు.
కనీసం ఆడవాళ్ళను మహిళా పోలీసులతో అరెస్ట్ చేయలేదు ఇది దుర్మార్గం
మాలలపై జరిగిన పోలీసుల దాడిని ప్రజాస్వామికవాదులు ఖండించాలి
నాలుగు దఫాలుగా ముట్టఢి విజయవంతం



వందల మంది అరెస్ట్
గోల్కొండ, ముషీరబాద్,నాంపల్లి, సైఫాబాద్, బోరబండ,,అసిఫానగర్ లకు తరలింపు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ.... రోస్టర్ ద్వారా మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది, జీవో 99 ని రద్దుచేసి మాల గ్రూప్ - 3 లోని 26 కులాలకు న్యాయం చేయాలి, 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లను మాలలకు కేటాయించాలని డిమాండ్ చేశారు, మ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ మాలల్ని విద్యా ఉద్యోగ అవకాశాలకు దూరం చేస్తున్నాడని అన్నారు ఈరోజు మాలలపై జరిగిన దాడి హేయమైన చర్య ప్రభుత్వం ముఖ్యమంత్రి దీనికి బాధ్యత వహించాలి, రోస్టర్ విధానంలో 20 లోపు రెండు పాయింట్లు మాలలకు కేటాయించాలని చెప్పి డిమాండ్ చేస్తున్నాము, ప్రజాస్వామ్యబద్ధంగా సెక్రెటరియట్ కు వచ్చిన మాలలపై పోలీసులు అమానుషంగా దాడి చేసి గాయపరచారు, దీనిని తీవ్రంగా ఖండిస్తూ అన్ని జిల్లాలలో నల్ల బ్యాడ్జిలతో అంబేద్కర్ విగ్రహాల ముందు నిరసన తెలుపలని పిలుపునిస్తున్నాం. వచ్చే అసెంబ్లీ నీకు అసెంబ్లీ సమావేశాలలో రోస్టర్ ను సవరించకపోతే ప్రభుత్వంతో మాలలు యుద్ధం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు తెలంగాణ వ్యాప్తంగా హాజరైనారు మేడి అంజయ్య, నల్లాల కనకరాజు, ర్యాకం శ్రీరాములు,నాయకోటి రవికాంత్,అసాది పురుషోత్తం,గౌడెల్లి చంద్రశేఖర్, చిట్టిమళ్ళ సమ్మయయ్య,,సుందర్ రావు, చింత సత్తి, రమణమూర్తి,బుట్టి సత్యనారాయణ,జెల్ల ప్రభాకర్, నీరటి రాములు,అల్లిబిల్లి మహేందర్,గంటల రేణుక, కనక భారతి,తీట్ల ఈశ్వరి, శీలం పుష్పలత, దొడ్డి మణెమ్మ,జక్కుల లలిత,జక్కుల సుమిత్ర, సుజాత,గజెల్లి లక్ష్మణ్,ఆరె కిషోర్, నీరటి శ్రీనివాస్, బ్యాగరి వెంకటేష్,గుజ్జుక పరుశరామ్, కాదె శంకర్,పసుల అశోక్, తిరుపతి,కాల్వ నరేష్,బెజ్జం రమేష్, పనికల శ్రీనివాస్,బొల్లం రాంకుమార్,ఉసిల్ల ఉదయ్,సాదు కుమారస్వామి,బండారి మహేందేర్,సంపతీ రఘు తవ్వ జయపాల్,తుప్పరి నర్సింగరావు,దార సాత్విక్, గుండమళ్ళతిరుపతి,పెరుమళ్ళ యాదగిరి, గార ఉపేందర్,లింగం కుమార్,రావుల శ్రీనివాస్,నిరంజన్, గాజుల భాస్కర్,పుట్టి.శ్రీనివాసరావు
వాసు మల్ల గౌతమ్,సెనగ ప్రభాకర్ ఇంజ.బాబి తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వక్ఫ్ పరిరక్షణ కమిటీ సభ్యుడిగా సీనియర్ న్యాయవాది ఎం.డి. హుస్సేన్ నియామకం



**వార్త సంధ్య కూకట్‌పల్లి :**
మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ మరియు సమన్వయ కమిటీ (District Waqf Protection & Coordination Committee) సభ్యుడిగా ప్రముఖ సీనియర్ న్యాయవాది ఎం.డి. హుస్సేన్‌ను జిల్లా కలెక్టర్ నియమించారు.
జిల్లా వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ భూములు, ఆస్తుల పరిరక్షణ, అక్రమ ఆక్రమణల నిరోధం మరియు వక్ఫ్ సంస్థల హక్కుల రక్షణ కోసం ఈ కమిటీ ప్రత్యేకంగా పనిచేయనుంది. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు జిల్లా కలెక్టర్‌కు అడ్వకేట్ ఎం.డి. హుస్సేన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు, సమాజ సంక్షేమానికి కట్టుబడి తన విధులను అంకితభావంతో, నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## 1000 రోజుల పాలన పేదల అభివృద్ధి కోసమే: డాక్టర్ పిడమర్తి రవి

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 2 :**




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1000 రోజుల విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా హిమాయత్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పిడమర్తి రవి హాజరయ్యారు . ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో వెయ్యి రోజులు పేదల కోసమే ప్రజా పాలన జరిగిందని పేదలకు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు మహిళ ఉచిత బస్సు సౌకర్యం అనేకమంది పేదల భూములను కార్పొరేట్ శక్తులు కబ్జాకు చేస్తున్న సందర్భంలో హైదరాబాద్ పేదల భూములను రక్షించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చెందుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ప్రగాఢ నమ్మకం పెరిగిందని రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి మరియు మంత్రి మండలి ఆధ్వర్యంలో చేపట్టే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి ప్రజా పాలన ప్రతి పేదవారు నేరుగా ప్రభుత్వ ని కలిసి తమ విజ్ఞప్తులను సమర్పించుకునే సమయం ఇస్తున్నందుకు రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ నాయకులు బట్టు శ్రీహరి నాయక్, శ్రీధర్ గౌడ్, సతీష్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ బొమ్మెర స్టాలిన్, బోరెల్లి సురేష్, దేవరకొండ నరేష్ చందర్ నాయక్ నక్క మహేష్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ మహిళలకు 'ఇందిరమ్మ యోజన' చెక్కుల పంపిణీ

**వార్తా సంధ్య కూకట్‌పల్లి :**




మైనారిటీ మహిళలను ఆర్థికంగా బలపరచి, స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన' పథకం కింద కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్‌లతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఈ ఆర్థిక సాయం ద్వారా మైనారిటీ మహిళలు చిన్నతరహా వ్యాపారాలు ప్రారంభించి స్వతంత్రంగా ఆదాయం పొందే అవకాశం లభిస్తుందన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో అర్హులైన మహిళలను గుర్తించి, వారి దరఖాస్తు ప్రక్రియను వేగవంతం చేస్తూ లబ్ధి చేకూరేలా బండి రమేష్ ప్రత్యేక చొరవ చూపారని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. రూ.50 వేల ఆర్థిక సాయం అందుకోవడంపై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి శ్రీధర్ బాబుకు, బండి రమేష్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుష్పారెడ్డి, వాజిద్ బాషా, అస్లాం తదితరులు పాల్గొన్నారు

## సమాచార, పౌర సంబదాల శాఖ అదనపు సంచాలకులుగా డి.ఎస్. జగన్.

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 2.**



సమాచార, పౌర సంబంధాల శాఖలో డి.ఎస్. జగన్ అదనపు సంచాలకుడిగా పదోన్నతి పొందారు. పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం డి.ఎస్. జగన్ డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డి.ఎస్. జగన్‌కు పదోన్నతి సందర్భంగా అభినందనలు తెలియజేశారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంతో పాటు ప్రభుత్వం, ప్రజలు, మీడియా మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం డి.ఎస్. జగన్ సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డా. జి. ముకుంద రెడ్డి ని కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పెషల్ కమిషనర్ ఆయనకు పదోన్నతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అదనపు సంచాలకుడిగా బాధ్యతలు స్వీకరించిన డి.ఎస్. జగన్ మాట్లాడుతూ, తనపై ప్రభుత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా విధులను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు విస్తృతంగా చేరవేయడంలో శాఖ అధికారులతో సమన్వయంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది డి.ఎస్. జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## సంపాదకీయం

# లయ తప్పిన హిమాలయం



నేపాల్‌లో సంభవించిన విపత్తు, ఎగువ అసోంలో ఎన్నడూ లేనంత స్థాయిలో వచ్చిన వరదలు.. అభివృద్ధి, పర్యావరణ పరిమితులు, విపత్తులను ఎదుర్కొనే సన్నద్ధత మధ్య ఉన్న ప్రమాదకరమైన అంతరాన్ని స్పష్టంగా బయటపెడుతున్నాయి. ఆగస్టు 26న హిమాలయ ప్రాంతంలో హిమానీనదం కూలిపోవడం, భారీ ఆకస్మిక వరదల కారణంగా నేపాల్‌ను కుదిపేసిన ఈ ఘోర విపత్తును కేవలం ఓ సుదూర పర్వత దేశం లో జరిగిన మరో విషాద ఘటనగా చూడకూడదు. ఇది మొత్తం హిమాలయ పర్వతశ్రేణికి, ముఖ్యంగా అసోం, బ్రహ్మపుత్ర లోయకు వచ్చిన హెచ్చరికగా పరిగణించాలి. నేపాల్, దానికి ఆనుకుని ఉన్న టిబెట్ ప్రాంతాల్లో రాళ్లు, మంచు, బురద, నీటితో కూడిన వరద ప్రవాహాలు జనావాసాలు, మౌలిక వసతులను ముంచెత్తడంతో కనీసం 800 మంది మరణించినట్లు, దాదాపు 1,000 మంది ఆచూకీ లేకుండా పోయినట్లు సమాచారం. హిమపాతం కారణంగా ఏర్పడిన బురద ప్రవాహం, హిమానీనదాల్లో అస్థిరత ఈ విపత్తుకు కారణాలుగా భావిస్తున్నారు. దీనికి తోడు వాతావరణ మార్పులు హిమాలయ పర్యావరణాన్ని మరింత బలహీనంగా మార్చుతున్నాయి. ఈ హెచ్చరికను ఈ ఏడాది ఎగువ అసోంను ముంచెత్తిన అసాధారణ వరదలతో కలిపి చూసినప్పుడు పరిస్థితి మరింత తీవ్రంగా కనిపిస్తుంది. తరతరాలుగా అసోం వరదలను ఎదుర్కొంటూనే ఉంది. బ్రహ్మపుత్ర, దాని ఉపనదుల సహజ ప్రవాహ చక్రంలో వరదలు ఒక భాగమే. అయితే 2026 జులై-, ఆగస్టులో ఎగువ అసోంను ముంచెత్తిన విపత్తు మాత్రం భిన్నమైనది. శివసాగర్, చరైడియో, జోర్హాట్, చుట్టుపక్కల ప్రాంతాలు.. దశాబ్దాలుగా ఇంతటి తీవ్రతతో వరదలను చూడని ప్రాంతాలు ఒక్కసారిగా నీట మునిగాయి. వరదలు సహజమే. కానీ విపత్తు ఎప్పుడూ సహజమైనది కాదు. హిమానీనదాలు క్రమంగా కరిగిపోతున్న కొద్దీ హిమ సరస్సుల పరిమాణం పెరగవచ్చు. వాటిని అడ్డుకునే మొరైన్ కట్టలు అస్థిరంగా మారే అవకాశం ఉంటుంది. కొండచరియలు విరిగిపడటం, మంచుచరియలు విరుచుకుపడటంవల్ల భారీ పరిమాణంలో నీరు ఒక్కసారిగా కిందికి దూసుకురావచ్చు. జిఎల్ఒఎఫ్‌లు (గ్లేషియల్ లేక్ ఔట్‌బర్ట్ ఫ్లడ్స్) అంటే హిమసరస్సుల కట్టలు తెగిపోవడం వల్ల సంభవించే ఆకస్మిక వరదలు. ఇవి అత్యంత వేగంగా దిగువ ప్రాంతాలకు చేరుకుని జనావాసాలు, మౌలిక వసతులను ధ్వంసం చేయగలవు. దిగువ ప్రాంతాల్లో చేపట్టే ప్రణాళికల్లో ఇలాంటి ప్రమాదాలను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని ఐసిఐఎంఒడి (ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ మౌంటెన్ డెవలప్‌మెంట్) ప్రత్యేకంగా హెచ్చరిస్తోంది. ఈ హెచ్చరిక మానవ జీవితాలపై ఎలాంటి ప్రభావం చూపగలదో నేపాల్ తాజాగా ప్రత్యక్షంగా చూపించింది. ఇది అసోం ముందు నిలిచే అత్యంత అసౌకర్యకరమైన ప్రశ్నకు మనల్ని తీసుకెళ్తోంది: హిమాలయాలు, హిమాలయాల దిగువ ప్రాంతాల్లో జలవిద్యుత్ ప్రాజెక్టుల విస్తరణ. అరుణాచల్‌ప్రదేశ్‌కు అపారమైన జలవిద్యుత్ సామర్థ్యం ఉంది. ఈ సామర్థ్యాన్ని వినియోగించాలన్న వాదన అర్థం చేసుకోదగినదే. భారత్‌కు విద్యుత్, పునరుత్పాదక ఇంధనం, వ్యూహాత్మక మౌలిక వసతులు అవసరం. అయితే పునరుత్పాదక ఇంధనమంటే ప్రమాదాలు ఉండవని కాదు. 2025లో అసోం కార్యకర్తలు సుబన్‌సిరి ప్రాజెక్టును మరోసారి 'పేలేందుకు సిద్ధంగా ఉన్న నీటి బాంబు' గా అభివర్ణిస్తూ, ప్రాజెక్టు ముందుకు సాగించే ముందు భద్రతకు సంబంధించిన సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇది ప్రజల్లో నెలకొన్న తీవ్ర భయాందోళనలకు అద్దంపడుతోంది. మరోవైపు కొత్త ప్రాజెక్టులు మాత్రం ముందుకు సాగుతున్నాయి. ఒకే నదీ పరీవాహక ప్రాంతంలో పది, ఇరవై, ముప్పై ప్రాజెక్టులు నిర్మిస్తే.. మొత్తం పరీవాహక ప్రాంతాన్నీ ఇంజినీరింగ్ చేసిన తర్వాత ఆ నదికి ఏమవుతుంది? అన్న ప్రశ్న తలెత్తుతుంది. అసోం ఎన్నో ఏళ్లుగా ఇదే ప్రశ్నను లేవనెత్తుతోంది. దీనికి శాస్త్రీయ సమాధానం లభించాల్సిన అవసరం ఉంది. విద్యుత్‌ను ఎవరు పొందుతున్నారు? ఆ విద్యుత్ కోసం ముప్పును ఎవరు భరిస్తున్నారు? హిమాలయ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన రాజకీయ, ఆర్థిక కోణం కూడా మరో అసౌకర్యకరమైన అంశాన్ని ముందుకుతెస్తోంది. భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులు కాంట్రాక్టులు, నిర్మాణ కార్యకలాపాలు, కన్సల్టెన్సీ ఫీజులు, భూలావాదేవీలు, రాజకీయ ప్రాధాన్యం, వాణిజ్య అవకాశాలను సృష్టిస్తాయి. అయితే వీటి ఆర్థిక ప్రయోజనాలు ప్రభుత్వాలు, కంపెనీలు, కాంట్రాక్టర్ల వంటి వర్గాల మధ్య కేంద్రీకృతమయ్యే అవకాశం ఉండగా.. పర్యావరణపరమైన నష్టాలు మాత్రం దిగువ ప్రాంతాల్లో నివసించే కోట్లాది ప్రజలపై పడతాయి. ఈ అసమతౌల్యాన్ని విస్మరించలేం. అయితే నిర్దిష్ట విపత్తు వల్ల ఏదైనా రాజకీయ నాయకుడు లేదా కంపెనీ వ్యక్తిగతంగా లాభపడిందని ప్రాజెక్టుకు సంబంధించిన ఆధారాలు లేకుండా ఆరోపించడం బాధ్యతారాహిత్యమే. కానీ హిమాలయ మౌలిక వసతుల అభివృద్ధి చుట్టూ ఉన్న రాజకీయ, వాణిజ్య ప్రోత్సాహకాలు.. దిగువ ప్రాంతాల ప్రజలను రక్షించాలన్న ప్రోత్సాహకాల కంటే బలంగా ఉన్నాయా? అని ప్రశ్నించడం మాత్రం పూర్తిగా సమంజసం. ఒక ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో వేల కోట్ల రూపాయల ఆర్థిక విలువను సృష్టించి.. దిగువ ప్రాంతాల్లోని లక్షలాది మంది ప్రజలను ప్రమాదాలకు గురిచేస్తే.. ఆ బాధ్యత ఎవరిది? అన్నది కీలకమైన ప్రశ్న. 'పర్యావరణ అనుమతి తీసుకున్న తర్వాతే ప్రాజెక్టుకు ఆమోదం లభించింది' అనే సమాధానాన్ని అసోం ప్రజలు అంగీకరించాల్సిందేనని చెప్పలేం. ఎందుకంటే పర్యావరణ అనుమతి అనేది నిరంతర పర్యావరణ పర్యవేక్షణకు ప్రత్యామ్నాయం కాదు. ఇదే సూత్రం భూటాన్‌కూ వర్తిస్తుంది. భూటాన్ భారత్‌కు స్నేహపూర్వక పొరుగు దేశం. మన దేశానికి ముఖ్యమైన భాగస్వామి కూడా. ఆ దేశ జలవిద్యుత్ రంగం భారత్‌తో సన్నిహితంగా అనుసంధానమై ఉంది. అయితే స్నేహబంధం జలప్రవాహాల వల్ల తలెత్తే ప్రమాదాలను తొలగించలేదు. భూటాన్ నుంచి దిగువకు ప్రవహించే నదులు నేరుగా దిగువ అసోంపై ప్రభావం చూపుతాయి. ఎగువ ప్రాంతాలనుంచి నీటిని విడుదల చేసిన తర్వాత నీటిమట్టాలు వేగంగా పెరిగితే.. దిగువ ప్రాంతాల్లో ఎంత త్వరగా ఆందోళన తలెత్తుతుందో ఇటీవలి పరిణామాలు చూపించాయి. 2026 ఆగస్టులో బొంగైగావ్, చిరాంగ్ జిల్లాల అధికారులు అప్రమత్తత హెచ్చరికలు జారీ చేశారు. మరి ఏం మారాలి? మొదటిది: హిమాలయాలను అంతులేని నిర్మాణ ప్రాంతంగా చూడటం ఆపాలి. కొత్త రహదారులు, సొరంగాలు, గనులు, ఆనకట్టలు, పట్టణాలు, విద్యుత్ ప్రసార మార్గాలకు అనుమతులు ఇచ్చే ముందు ఆ ప్రాంతం ఎంతవరకు నిర్మాణాలను తట్టుకోగలదో కచ్చితంగా అంచనా వేయాలి. రెండోది: ఒక్కో ప్రాజెక్టుకు విడివిడిగా అనుమతులు ఇవ్వడం కాకుండా.. సమష్టి ప్రభావాన్ని అంచనా వేయాలి. ఒక్క ఆనకట్ట వల్ల కలిగే ప్రభావం పరిమితంగానే కనిపించవచ్చు. కానీ అదే నదీ పరీవాహక ప్రాంతంలో డజన్ల కొద్దీ ఆనకట్టలు, రహదారులు, సొరంగాలు, విద్యుత్ ప్రసార మార్గాలు, గనులు, నివాస ప్రాంతాలు ఏర్పడితే.. వాటి సమష్టి ప్రభావం పూర్తిగా భిన్నంగా ఉండవచ్చు. అందువల్ల నదీ పరీవాహక ప్రాంతం మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుని పర్యావరణ ప్రభావ అంచనాను తప్పనిసరి చేయాలి.

# మరోమారు సిజెపి ఆందోళన !



కాక్రోచ్ జనతా పార్టీ మరో ఆందోళనకు సిద్ధమవుతోంది. కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీజేపీ సెప్టెంబర్ 5న ఈ మార్చ్ చేపడుతోంది. గతంలో ఢిల్లీలో జరిగిన ఆందోళన సందర్భంగా కేసుల ఎత్తివేత, విద్యార్థులకు పరిహారం వంటి హామీలను కేంద్రం ప్రకటించింది. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అయితే హామీలు అమలు చేయాలని గతకొంత కాలంగా సిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. సెప్టెంబర్ 5న ఢిల్లీలో నిర్వహించనున్న నిరసన మార్చ్‌ను అడ్డుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు ఈ మార్చ్ నిర్వహించనున్నట్లు సీజేపీ ప్రకటించింది. ప్రస్తుతం ఈ అంశంలో న్యాయపరంగా జోక్యం చేసుకోవాల్సి నంత అత్యవసర పరిస్థితి లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే నిరసన సందర్భంగా ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వ్యవహరిస్తారని ఆశిస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలో మరోమారు ఆందోళన చేస్తే ఢిల్లీలో ఉద్రిక్తతలు నెలకొంటాయని, మార్చ్‌కు అనుమతి నిరాకరించాలని రిటైర్డ్ పోలీస్ అధికారి సుప్రీంను ఆశ్రయించారు. సెప్టెంబర్ 5న జరగనున్న నిరసన మార్చ్ శాంతిభద్రతలు, విధానపరమైన అంశాలతో ముడిపడి ఉందని సీజేఐ సూర్యకాంత్ తెలిపారు. వీటిని సంబంధిత శాంతిభద్రతల సంస్థలు, ఇతర భాగస్వాములు పరిష్కరించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం కోర్టు జోక్యం చేసుకోవాల్సిన బలమైన కారణాలు కనిపించడం లేదని స్పష్టం చేశారు. రిటైర్డ్ ఢిల్లీ పోలీస్ అధికారి రాజేంద్ర సింగ్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. జూలై 20న జంతర్ మంతర్ దగ్గర జరిగిన సీజేపీ నిరసన సందర్భంగా గాయపడిన పోలీసు సిబ్బందికి పరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ఆస్తులకు జరిగిన నష్టాన్ని బాధ్యుల నుంచి వసూలు చేయాలని పిటిషన్‌లో కోరారు. పార్లమెంట్, ఇతర కీలక ప్రభుత్వ సంస్థలకు సమీపంలో నిర్వహించే నిరసనలకు సంబంధించి ప్రత్యేక మార్గదర్శకాలను రూపొందించాలని పిటిషనర్ కోరారు. నిరసనలు నిర్వహించకూడని ప్రాంతాలు లేదా రక్షిత ప్రాంతాలను సహేతుకమైన పరిధిలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది ఈ అంశానికి సంబంధించిన అనేక విషయాలను ఇంకా పరిశీలించాల్సి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే ప్రతి అంశాన్ని సుప్రీంకోర్టు పరిశీలించలేదని సీజేఐ స్పష్టం చేశారు. ముందుగానే దీనిపై ఎలాంటి నిర్ణయాలు ప్రకటించ లేమని సుప్రీం స్పష్టం చేసింది. అలాగే నిరసనలకు సంబంధించిన అంశాలను పరిశీలించేందుకు సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన హై పవర్డ్ కమిటీని ఆశ్రయించాలని సీజేఐ సూచించారు. అన్ని అంశాలను మేము పరిశీలించలేం. ప్రతి విషయంపైనా వ్యాఖ్యానించం. మేము ఏర్పాటు చేసిన హై పవర్డ్ కమిటీని ఆశ్రయిం చండని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఒక్కో అంశాన్ని కమిటీ పరిశీలించి తమ అభిప్రాయాలను కోర్టుకు సమర్పిస్తుందని తెలిపారు. ఈ కమిటీని సీజేఐ 'తటస్థ అంపైర్'గా అభివర్ణించారు. నిరసనలకు సంబంధించిన విస్తృత విధానపరమైన, శాంతిభద్రతల అంశాలపై సంబంధిత వర్గాలు చర్చించు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 5న ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు సీజేపీ తాజా నిరసన మార్చ్ నిర్వహించనున్నట్లు కోర్టుకు తెలియజేశారు. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు జరగనున్న విషయాన్ని పిటిషనర్ సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విదేశీ ప్రముఖులు ఢిల్లీకి రానున్న నేపథ్యంలో భద్రతా పరమైన ఆందోళనలు ఉన్నాయని, అందువల్ల నిరసన మార్చ్‌ను బ్రిక్స్ సదస్సు పూర్తయ్యే వరకు వాయిదా వేయాలని ఆయన వాదించారు. అయితే సీజేఐ స్పందిస్తూ.. 'ఇవి శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలు. నిర్ణయం శాంతిభద్రతల సంస్థలే తీసుకోవాలి. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వ్యవహరిస్తారని మేము విశ్వసిస్తున్నాం, ఆశిస్తున్నాం. ప్రస్తుతానికి మేము జోక్యం చేసుకోవడానికి బలమైన కారణాలు కనిపించడం లేదని పేర్కొన్నారు. ఒకవేళ నిరసన సందర్భంగా ఏదైనా అవాంఛనీయ లేదా ఆందోళనకర ఘటన చోటుచేసుకుంటే.. పిటిషనర్ కొత్తగా దరఖాస్తు చేసుకుని కోర్టును ఆశ్రయించవచ్చని సీజేఐ తెలిపారు. ఈ కేసును నిరసనలు, వాటికి సంబంధించిన ఇతర అంశాలపై ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పిటిషన్లతో కలిపి తదుపరి విచారణకు తీసుకోవాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. మొత్తంగా ఇప్పుడు సెప్టెంబర్ 5 మరోమారు చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీలో ర్యాలీతో నిజంగానే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందా అన్నదే ప్రశ్న. ఎందుకంటే గత ఆందోళనలో అసాంఘిక శక్తులు చేరాయి. ఖలిస్తాన్, ఇస్లామిక్ ఉగ్రవాదులు చేరారన్న సమాచారం ఇంటిలిజెన్స్ వద్ద ఉంది. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు తీసుకునే నిర్ణయం కీలకం కానుంది.

# డాలర్‌కు 'బ్రిక్స్' చెక్స్?




ప్రపంచంలో 400 కోట్ల జనాభా, ఆర్థిక వ్యవస్థలో 41 శాతం, వాణిజ్యంలో 26 శాతం వాటా కలిగిన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా తదితర దేశాలతో కూడిన బ్రిక్స్ అగ్రనాయకులు సెప్టెంబర్ 12, 13 తేదీలలో భారత్ రాజధాని న్యూఢిల్లీలో సమావేశమై అనేక కీలక నిర్ణయాలకు నాంది పలుకనున్నారు. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వర్ధమాన దేశాల మీద ఎడాపెడా సుంకాలు పెంచుతూ వాటి ఆర్థిక, వాణిజ్యాలను దెబ్బ తీస్తున్న పూర్వరంగంలో జరుగుతున్న బిక్స్ 18వ శిఖరాగ్ర సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా పార్లమెంటు, సుప్రీంకోర్టు అడ్డుకున్నా మరో సాకుతో సుంకాలు పెంచడం ట్రంప్ ఆపనందున డాలర్ పెత్తనాన్ని ఎదుర్కొనేందుకు ఆర్ 5 పేరుతో బిక్స్ కరెన్సీని చెలామణిలోకి తేవాలని కూటమి సభ్య దేశాలు కృతనిశ్చయంతో ఉన్నాయి. భారత ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరగనున్న ఈ అగ్రనాయక సభలో మనకు నమ్మకమైన మిత్రుడుగా వున్న రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, తదితర సభ్యదేశాల అధినాయకులు తమ తమ భారీ ప్రతినిధి వర్గాలతో శిఖరాగ్ర సభకు రానున్నారు.

అగ్రరాజ్యం అమెరికా ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఐక్యరాజ్య సమితిలను నియంత్రణ చేస్తూ అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాలను దెబ్బతీసే యత్నాలు చేస్తూనే ఉన్నందున ఈ సంస్థలలో తేదలచిన సంస్కరణల గురించి అగ్రనాయకులు చర్చించనున్నారు. మానవాళి శ్రేయస్సు లక్ష్యంగా, అంకుర సంస్థల ఏర్పాటు, కొత్త ఆవిష్కరణలు, స్వచ్ఛ ఇంధన ఉత్పత్తి, పెంపు, సుస్థిర సరఫరా గొలుసుల ఏర్పాటు వంటి అనేక ప్రాముఖ్యం గల అంశాలపై అగ్ర నాయకులు తీసుకునే నిర్ణయాలు పేద దేశాలకు ఎంతో ఉపయోగకరం. ప్రపంచవ్యాప్తంగా పలు కీలక ప్రాంతాల్లో ఎడతెగని సంఘర్షణలు, యుద్ధాల వల్ల సరఫరా గొలుసులకు తీవ్ర అంతరాయం ఏర్పడి ప్రజలు సతమతమవుతున్నారు. అందుకే సరకుల రవాణా గొలుసుల పటిష్టత ద్వారా నిరాటంకంగా సరఫరాలు పెరిగి, వాణిజ్య అభివృద్ధి జరగడం అన్ని దేశాలకు అవసరమే. సుస్థిర రీతిలో సరకుల రవాణా సహకారం పెంపొందించడం, స్వచ్ఛంద ఏకాభిప్రాయం గురించి, బిక్స్ బ్యాంక్ ఏర్పాటుపై దృష్టి సారించనున్నారు. సభ్యదేశాల మీద ఏకపక్షంగా విధించే ఆంక్షలను ఎదుర్కోవడంపై 11 సభ్య దేశాలు, మరో 10 భాగస్వామ్య దేశాల నేతలు చర్చిస్తారు. ఆఫ్రికన్ యూనియన్, గల్ఫ్ సహకార మండలి, ఏషియన్ యూనియన్ నాయకులు, ఇరాన్, యుఎఇ, ఇండోనేషియా అధ్యక్షులు, అగ్ర నాయక సభలో పాల్గొంటున్నారు. ఈజిప్టు, సౌదీ అరేబియా, సభ్య దేశాలు గా, బెలారస్, బొలీవియా, క్యూబా, కజకిస్తాన్, మలేసియా, నై జీరియా, ఉగాండ, వియత్నాం, థాయిలాండ్, ఉజ్బెకిస్తాన్‌లు భాగ స్వామ్య దేశాలుగా పాల్గొనడం విశేషం. ప్రపంచ జనాభాలో మొదటి స్థానంలో ఉన్న భారత్, రెండో స్థానంలో ఉన్న చైనా మధ్య ఈ సందర్భంగా జరిగే ఆర్థిక, వాణిజ్య చర్చలు ఉభయ తారకంగా ఉండగలవని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ నేతృత్వంలో వచ్చే భారీ ప్రతినిధి వర్గం, మన ప్రధాని నేతృత్వంలో భారత ప్రతినిధి వర్గంతో జరిగే చర్చలు ద్వైపాక్షిక సంబంధాల ఇతోధిక వృద్ధి కి, ఆర్థిక, వాణిజ్యం విస్తరణకు తోడ్పడుతాయని రెండు దేశాలు ఆశాభావంతో వున్నాయి. అతి పెద్ద జనాభా, ఆర్థిక వ్యవస్థ, విస్తీర్ణం, ప్రాచీన నాగరికతలు గల భారత చైనాల మధ్య సుహృద్భావ సంబంధాలు నెలకొంటే అది ఉభయ దేశాల ప్రజలకు ఎంతో మేలు. కొనుగోలు శక్తి విషయంలో చైనా తొలి స్థానంలో, భారత్ 3వ స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచ జనాభాలో భారత, చైనాలు 35 శాతం కలిగి ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇటీవల భారత, చైనాలలో పెక్కు నగరాల మధ్య నేరుగా విమాన సర్వీసులు పునఃప్రారంభమై ఆర్థిక, వాణిజ్య అభివృద్ధికి బాటలు వేస్తున్నాయి. నగరాలు, యూని వర్శిటీలు, వాణిజ్య, పారిశ్రామిక సంస్థల మధ్య సహకారం విస్తరి స్తున్నది. ఇది రెండు దేశాలకే గాక ఆసియాకు, మొత్తం ప్రపంచానికి లాభిస్తుంది. భారత, చైనాలు సమీప భవిష్యత్తులో ప్రపంచ ఆర్థికాభివృద్ధికి చోదకశక్తులుగా నిలువనున్నాయి. రెండు దేశాల ఉమ్మడి జిడిపి ప్రస్తుతం 28.4 శాతం. రెండు దేశాల పంచశీల సిద్ధాంతం అంతర్జాతీయ సంబంధాలకు ప్రాతిపదికగా ఉన్నాయి. కలసి సాగితే, పరస్పర సహకారం పెంపొందించు కుంటే అది రెండు దేశాల ప్రజలకు, ఆర్థిక వ్యవస్థలకు ఎంతో ప్రయోజనకరం. సాంకేతిక పరిజ్ఞానంతో యువత రానున్న కాలంలో రెండు దేశాలకు వారధులుగా నిలవనున్నారు. బిక్స్, అనుబంధ దేశాలు ప్రపంచ జిడిపిలో 35 ట్రిలియన్‌లు దాటు తున్నందున ఈ దేశాల సమష్టి శక్తి, వచ్చే రెండేళ్లలో జి-7 దేశాల కంటే 3 రెట్లు ఎక్కువగా వృద్ధిచెందనున్నట్లు ఆర్థిక నిపుణులు అంచనా. ప్రాచీన నాగరికత లకు నెలవులైన బిక్స్ దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు పెంపొందితే అది విశ్వశ్రేయస్సుకు ఎంతో మేలు చేస్తుంది.

# అవసరమైతేనే బంగారం కొనండి

**-ప్రజలకు మోదీ మళ్లీ విజ్ఞప్తి**

**-విదేశీ యాత్రలు వద్దని సూచన**



న్యూఢిల్లీ:
బంగారం కొనుగోళ్ల విషయంలో ప్రజలకు ప్రధాని మోదీ మరోసారి కీలక విజ్ఞప్తి చేశారు. అవసరం లేకపోతే బంగారం కొనకూడదు అని సోషల్ మీడియాలో విడుదల చేసిన వీడియోలో పిలుపునిచ్చారు. మే 11న కూడా ప్రధాని ఇదే రకమైన విజ్ఞప్తి చేశారు. ప్రజల సంకల్ప బలాన్ని, కఠోర శ్రమను కూడా మోదీ ప్రశంసించారు. ఇది మన సామూహిక శక్తిని నిదర్శనమని ఆయన చెప్పారు. ప్రపంచమంతా యుద్ధాలతో చుట్టుముట్టి ఉందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని కొందరు వ్యక్తులు అబద్ధాలను ఉపయోగించి నిరాశను వ్యాప్తి చేయడానికి, వాతావరణాన్ని పాడుచేయడానికి ప్రయత్నిస్తున్నారని మోదీ ఆరోపించారు. విదేశీ యాత్రలు వద్దు సెలవుల కోసం విదేశాలకు వెళ్లడం, విదేశాల్లో వివాహాలు చేసుకోవడం వంటివి ప్రజలు మానుకోవాలని ఆయన సూచించారు. ప్రజలు మేక్ ఇన్ ఇండియా మంత్రంతో ముందుకు సాగాలని, అవసరం లేకపోతే ప్రజలు బంగారం కొనకూడదని ఆయన అన్నారు.

వార్త సంధ్య


# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు రుణాలు




**మంథని, (వార్త సంధ్య)సెప్టెంబర్ 2**
రైతుల వ్యవసాయ అవసరాల కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు కర్షక మిత్ర రుణాలు మంజూరు చేసినట్లు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ కార్యాలయంలో రుణాలు మంజూరైన రైతులకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య తో కలిసి మంగళవారం రుణ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ పనులకు అవసరమైన ఆర్థిక సహకారం అందించడమే సహకార సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించాలని ఆయన సూచించారు. రైతుల సంక్షేమం కోసం సహకార సంఘం ద్వారా మరిన్ని రుణ సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్శవేన సంతోష్ కు రూ. 7.80లక్షలు, మీసాల రవి, పర్శవేన బాలరాజు, నాగుల జగన్, అనవేన రాజేశ్వరి కి రూ.6లక్షల చొప్పున మంజూరు కాగా, చెక్కులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సహకార సంఘం పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు రుణ లబ్ధిదారులు పాల్గొన్నారు..

# విముక్త జాతుల దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వం




GOVERNMENT OF TELANGANA
TELANGANA MOST BACKWARD CLASSES DEVELOPMENT CORPORATION, HYDERABAD

K.Aloke Kumar,
M.Sc., LLB.,
Chief Executive Officer

6th Floor, D.S.S. Bhavan,
Masab Tank, Hyderabad-500 028.
Telangana, India.
Ph: 23399094,
e-mail: tsmbcdc@gmail.com

Lr.Rc.No.A/170/MBC/2024, Dt:29.08.2026

To
All the District BC Development Officers,
Telangana, Hyderabad.

Sir/Madam

Sub: TGMBCDC, Hyderabad – Estt., - Celebrations of **"VIMUKTA JATHULA DINOSTAVAM"** on 31st August, 2026 at District Collectorates on officially – Orders – Issued.
Ref: 1. This Office Lr.Rc.No.A/170/MBC/2024, Dt:07.08.2026 addressed to Govt., BCW, TG., Hyderabad.
2. Govt.Memo.No.2235/D/2026, BCW (D) Dept., Dt:27.08.2026.
3. Note approval of the Commissioner of BC Welfare, Telangana, Hyderabad.

@@@

The attention of all the District BC Development Officers (except Hyderabad) in the State is invited to the subject and ref cited and informed that, the Government has accorded permission for celebrating **"VIMUKTA JATHULA DINOSTAVAM"** falling on 31st August, 2026 vide ref 2nd cited.

Hence, all the District BC Development Officers in the State is hereby directed to celebrate **"VIMUKTA JATHULA DINOSTAVAM"** on 31st August, 2026 at District Collectorates officially on par with Mahathma Jyothiba Pule Jayanthi and Sri Sarvai Papanna Jayanthi etc. by inviting Community Leaders of DNT castes identified vide G.O. Ms. No. 10, BCW(B) Dept., Dt:12-06-2026. They should discuss the facts on Vimukthi Jathulu.

Further, it is informed that, an amount of Rs.5,000/- @ each District will be sanctioned separately to meet the expenditure of the "VIMUKTA JATHULA DINOSTAVAM".

CHIEF EXECUTIVE OFFICER

Copy to all the District Collectors (except Hyderabad).
Copy to the Principal Secretary (FAC), BCW, TG., Hyderabad for information.
Copy to the Commissioner of BC Welfare, TG., Hyderabad for information.
Copy to OSD to the Hon'ble Minister, BC Welfare, TG., Hyderabad for information.
Copy to the Accounts Section of this office for further Payments.

**మంథని, (వార్త సంధ్య)సెప్టెంబర్ 2**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జ్యోతి రావు బాపూలే, సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. చాలా కాలంగా అత్యంత వెనుకబడినటువంటి సంచార జాతులు, అర్థ సంచార జాతులు కూడా ప్రతి సంవత్సరం ఆగస్టు ముప్పై ఒకటిన విముక్త జాతుల దినోత్సవం జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో ఆమోదం పొంది అధికారికంగాఒక జీవో విడుదల చేసినందుకు మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు సహచర మంత్రి వర్గానికి, అధికారులందరికీ యాభై ఒక్కటి కులాలు తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల తరఫున, తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం మాజీ కార్యనిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య మంథని నియోజక వర్గం పూసల సంఘం బీసీ ఫెడరేషన్ కులాల సమితి కన్వీనర్ కావేటి సమ్మయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విముక్త జాతుల దినోత్సవం అధికారికంగా ప్రకటించడం తెలంగాణలోని ప్రతి జిల్లాలో ఆగస్టు 31వ తేదీన ప్రతి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విముక్త జాతుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం హర్ష నియమన్నారు. ఈ నేపథ్యంలో బీసీ కులాల కార్పొరేషన్ చైర్మన్ లను, వైస్ చైర్మన్ లను పాలక మండలీ ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు..

# నల్ల బ్యాడ్జీలతో ప్రభుత్వ ఉద్యోగులనిరసన



**మంథని, (వార్త సంధ్య)సెప్టెంబర్ 2**
టీఎన్జీఓఎస్, టీజీఈజేఎస్సీ సంఘాల పిలుపు మేరకు మంథని పట్టణంలో ప్రభుత్వ ఉద్యోగులు మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగులకు అమలులో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని సీపీఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని ఓపీఎస్ పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ మంథని డివిజన్ అధ్యక్షుడు నూకల శంకర్, తహసీల్దార్ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ బి. కిరణ్ కుమార్, సీనియర్ సహాయకులు, మండల సర్వేయర్లు, సీనియర్ అసిస్టెంట్లు, గ్రామపంచాయితీ కార్యాలయాల జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు, కార్యాలయ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు..

# ఆర్జీ-త్రీ,ఏపీఏ క్రీడా సమన్వయకర్తగా బూర్ల సదానందం



**రామగిరి, (వార్త సంధ్య)సెప్టెంబర్ 2**
సింగరేణి ఆర్జీ-త్రీ,అడ్రియాల ప్రాజెక్టు (ఏపీఏ) ఏరియాల 2026-27 వార్షిక క్రీడల నిర్వహణ కోసం క్రీడా కమిటీని ఆర్జీ-త్రీ ఏరియా జీఎం ఎస్.మధుసూదన్ ప్రకటించారు.ఓసీపీ-2లో ఈపీ ఎలక్ట్రిషియన్గా విధులు నిర్వహిస్తున్న బూర్ల సదానందను క్రీడా సమన్వయకర్తగా నియమించారు.గత 30 సంవత్సరాలుగా హాకీ క్రీడాకారుడిగా సింగరేణి సంస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్న బూర్ల సదానందం, దేశవ్యాప్తంగా వివిధ కోల్ కంపెనీలు నిర్వహించిన కోల్ ఇండియా క్రీడా పోటీల్లో పాల్గొన్నారు.పలుమార్లు సింగరేణి జట్టు పతకాలు సాధించడంలో కీలకపాత్ర పోషించారు.తన క్రీడా ప్రతిభతో 'ఎమర్జింగ్ ప్లేయర్', 'బెస్ట్ ప్లేయర్' అవార్డులను సైతం అందుకున్నారు.ఆయనకు 'నల్లవజ్రం' పురస్కారం కూడా లభించింది. అనుభవజ్ఞుడైన క్రీడాకారుడిని క్రీడా సమన్వయకర్తగా నియమించడం పట్ల క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ సదానందకు అభినందనలు తెలిపారు. అలాగే కే.ఎల్.ఎన్.ప్రసాద్, వీర్ల సంపత్, గంధం శ్రీనివాస్,హాఫీజుద్దీన్, వి.వి.గౌడ్, సారయ్య,నర్సింహారెడ్డి,సత్యనారాయణ, డి.శ్రీనివాస్,నారాయణ,చంద్రశేఖర్ రెడ్డికి వివిధ క్రీడల నాయకత్వ బాధ్యతలను అప్పగించారు.వారి నియామకం పట్ల ఆర్జీ-3,ఏపీఏ ఏరియాల క్రీడాకారులు శుభాకాంక్షలు తెలిపారు.కాగా 2026-27 వార్షిక క్రీడలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి.

# కలిసికట్టుగా అభివృద్ధిపై దృష్టి సారిద్దాం

**-సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**




**రామగిరి,(వార్త సంధ్య)సెప్టెంబర్ 2**
గ్రామాభివృద్ధిలో కలిసికట్టుగా పని చేద్దామని సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు అన్నారు.రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది.గ్రామ అభివృద్ధికి సంబంధించి వివిధ అంశాలపై చర్చించారు. వర్షాకాలంలో పారిశుధ్యం పై దృష్టి సారించాలని ఆమె కోరారు. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.గ్రామంలో వివిధ వాడలో ఉన్న సమస్యలు తీర్చడానికి నిర్ణయించారు.రత్నాపూర్ ప్రధాన రహదారి వెడల్పు చేయడం,నూతన రోడ్డు వేయడానికి తీర్మాణం చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ బాద్రపు ప్రవళిక ప్రశాంత్,పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్ వార్డు సభ్యులు కేక్కేర్ల ఉషా అశోక్,బత్తుల రాజమణి రమేష్, జక్కుల పద్మచందన్,బత్తిని ప్రశాంత్,పున్నం మణితేజ,అల్లి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 12న లోక్ అదాలత్

**-సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్**



**(వార్త సంధ్య)సెప్టెంబర్ 2 మెట్ పల్లి**
సెప్టెంబర్ 12 నాటి లోక్ అదాలత్ కార్యక్రమం విజయ వంతం చేద్దాం అని మెట్ ప ల్లి సీనియర్ సివిల్ జడ్జి ఆ ర్. అజయ్ కుమార్ పేర్కొ న్నారు. మంగళవారం మం డల లీగల్ సర్వీసెస్ ఆధ్వ ర్యంలో పోలీసులు మరి యు మీడియాషన్ కో ఆర్డి నేటర్లతో సమన్వయ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ, గత లోక్ అదా లత్ కి సహకరించిన మాది రిగానే ఈసారి కూడా భారీ సంఖ్యలో కేసుల డిస్ప?ర్జ్ కోసం పోలీసులు మరియు న్యాయవాదులు సహకరిం చాలని కోరారు. ఈ సమా వేశం లో జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి, సె కండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ద య్యా రాజారాం, బార్ అసో సియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, ఎస్సైలు కిరణ్ కు మార్, నవీన్ కుమార్, అని ల్ కుమార్, సందీప్ రావు, మీడియాషన్ కో ఆర్డినేటర్లు ఓజ్జెల శ్రీనివాస్, బక్కూరి ర మేష్, పసునూరి శ్రీనివాస్, లోక్ అదాలత్ మెంబర్లు జే డి సుధాకర్, రిటెయినర్ లా యర్లు పుప్పాల భానుమర్తి, తోగిటి రాజశేఖర్ లు ఉ న్నారు.

# క్యాన్సర్ వ్యాధి పట్ల అ ప్రమత్తంగా ఉండాలి



**(వార్త సంధ్య)సెప్టెంబర్ 2ం/మెట్ పల్లి**
రోజు, రోజుకి వికృత రూపం దాలుస్తున్న క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండా ల్సిన అవసరం ఉందని మె ట్ పల్లి జూనియర్ సివిల్ జ డ్జి వినుకొండ మాధవి అ న్నారు. మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయవా ది చాప కిషోర్ సంతాప సభ లో ఆమె పాల్గొన్నారు. ఆ యన ఫోటోకి పూలమాల వే సి నివాళులు అర్పించిన అ నంతరం ఆమె మాట్లాడు తూ, క్యాన్సర్ తో న్యాయ వాది మృతి చెందడం ది గ్భ్రాంతి కలిగించిందని ఆవే దన వ్యక్తం చేసారు. క్యాన్స ర్ వచ్చాక పోరాటం కన్నా ముందు జాగ్రత్త తీసుకోవ డం వల్ల ఇలాంటి బాధాకర మైన వార్తల్ని వినాల్సిన అ వసరం రాదన్నారు. ముంద స్తుగా క్యాన్సర్ పరీక్షలు చే సుకోవడం ఉత్తమం అని సూచించారు. అనంతరం న్యాయవాదులు రెండు ని ముషాలు మౌనం పాటించా రు. న్యాయవాది మృతికి సంతాప సూచకంగా సోమ వారం మరియు మంగళ వారం వారి విధులకు దూ రంగా ఉన్నారు. ఈ కార్యక్ర మం లో ద్వితీయ శ్రేణి న్యా యమూర్తి దయ్యా రాజా రాం, అడిషనల్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌ డ్, బార్ అసోసియేషన్ అ ధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, ప్ర ధాన కార్యదర్శి నల్ల రాజేం దర్ మరియు సభ్యులు పా ల్గొన్నారు.

# సెప్టెంబర్ 2 -- పెన్షన్ విద్రోహ దినం / బ్లాక్ డేగా ఉద్యోగుల నిరసన

**-సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలి**







**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 2**
: సిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా ఈరోజు సెప్టెంబర్ 1ను ఉద్యోగులు బ్లాక్ డే / పెన్షన్ విద్రోహ దినంగా పాటించారు.
హైదరాబాద్ సిటీ చైర్మన్ కట్టకూరి శ్రీకాంత్, కన్వీనర్ గండూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హైదరాబాద్లోని భీమా భవన్, అబిడ్స్ మరియు ఎకనామిక్స్ ఒ స్టాటిస్టిక్స్ డిపార్ట్మెంట్, ఖైరతాబాద్ వద్ద హెచ్ ఓ డి ఉద్యోగుల ఆధ్వర్యంలో లంచ్ అవర్ డెమాన్స్ట్రేషన్ నిర్వహించారు. ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని నినదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ మారం జగదీశ్వర్ సెక్రటరీ జనరల్ ఎలూరి శ్రీనివాసరావు హాజరై ఉద్యోగుల పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించే పాత పెన్షన్ విధానం ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10న నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

**ప్రధాన డిమాండ్లు**
సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ ను వెంటనే పునరుద్ధరించాలి.
2వ పిఆర్సిని వెంటనే అమలు చేయాలి.
పెండింగ్లో ఉన్న 6 విడతల డి ఎ డియర్ ను వెంటనే విడుదల చేయాలి.
పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి.
నూతన ను సమర్థవంతంగా అమలు చేయాలి.
హెచ్ ఓ డి ఉద్యోగులకు సెక్రటేరియట్లో 12.5 శాతం కోటాను వెంటనే అమలు చేయాలి.
సెప్టెంబర్ 10న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి.
ఈ కార్యక్రమంలో ముజీబ్ హుస్సేన్ టీఎన్జీఎస్ జనరల్ సెక్రెటరీ శ్యామ్ టీజీవోస్ జనరల్ సెక్రెటరీ ముత్యాల సత్యనారాయణ గౌడ్ కస్తూరి వెంకటేశ్వర్లు ఉమాదేవి శైలజ చంద్రశేఖర్ కొండల్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి హైదరాబాద్ సిటీ నాయకులు, లక్ష్మణ్ నిరంజన్ రెడ్డి హరికృష్ణ మహేందర్ రావు అమరేందర్ బాబు శంకర్ మహేష్ గౌడ్ వరలక్ష్మి ప్రభాకర్ మోహన్ విజయ్ రమేష్ అర్మని రాజు పి లక్ష్మీ నరసింహస్వామి ప్రభాకర్ రెడ్డి లక్ష్మీ బాలాజీ వివిధ శాఖల ఉద్యోగులు, సంతోష్ బాల నర్సింగరావు పేరెంట్ అకౌంట్ డిపార్ట్మెంట్ నుంచి శ్రీను ఎకనామి క్రైమ్ స్టేటస్ డిపార్ట్మెంట్ దేవేందర్ ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ నుంచి మధు గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ ఈశ్వర్ ఆనంద్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ డిపార్ట్మెంట్ ఫిషరీస్ విలియమ్స్ సతీష్ శర్మ లేబర్ డిపార్ట్మెంట్ ఎక్సైజ్ మహేందర్ యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు మరియు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

vaartha sandhya
వార్త సంధ్య


## ఉరి వేసుకుని మమతా బెనర్జీ మేనకోడలు ఆత్మహత్య



**కోల్‌కతా (వార్త సంధ్య)సెప్టెంబర్ 2.** :
పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మేనకోడలు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. బాధితురాలు పేరు బ్రిస్టీ ముఖర్జీ. ఆమె వయసు 28 ఏళ్లు. బీర్‌భమ్‌లోని రాంపూర్‌హట్‌లో ఆమె బలవన్మరణానికి పాల్పడింది. టీచర్ ఉద్యోగం కోల్పోవడంతో బ్రిస్టీ మానసిక సమస్యతో బాధపడుతున్నది. 2023 మార్చిలో బోల్‌పుర్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో నాన్ టీచింగ్ సిబ్బందిలో ఆమె చేరింది. కానీ టీచర్ రిక్రూట్మెంట్‌లో అక్రమాలు జరిగినట్లు రుజువు కావడంతో సుమారు 26 వేల మంది టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉద్యోగులను ప్రభుత్వం తొలగించిన విషయం తెలిసిందే. అభ్యర్థుల నుంచి డబ్బు తీసుకుని ఫేవర్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. టీచర్ల నియామకాన్ని కోల్‌కతా హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టు కొట్టివేసింది. కుసుంబ గ్రామానికి చెందిన బ్రిస్టీ ముఖర్జీ తండ్రి నిహార్ ముఖర్జీ. ఆయన మమతా బెనర్జీకి సోదరుడు అవుతాడు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో ఆయన నేతగా ఉన్నారు. అయితే టీచర్ల రిక్రూట్మెంట్‌పై కోర్టు తీర్పు తర్వాత బ్రిస్టీ తీవ్ర క్షోభకు గురైనట్లు తెలుస్తోంది. ఎంపికైన అభ్యర్థుల జాబితాలో ఆమె 608వ స్థానంలో ఉన్నది

## ఢిల్లీలో ఇంటింటికీ సోలార్ ప్యానెల్స్

**-2.3 లక్షల ఇండ్లకు ఉచితం.. ప్రభుత్వం నిర్ణయం**



**న్యూఢిల్లీ, (వార్త సంధ్య)సెప్టెంబర్ 2.** :
ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర పరిధిలోని 2.3 లక్షల ఇండ్లకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లు అందించాలని నిర్ణయించింది. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వ సోలార్ ఎనర్జీ పాలసీకి రెండోసారి మార్పులు చేసింది. సోలార్ ప్యానెళ్ల ఇన్‌స్టలేషన్‌తోపాటు నిర్వహణ ఖర్చుల్ని కూడా ప్రభుత్వమే భరించనుంది. ఈ నిర్ణయానికి రాష్ట్ర క్యాబినెట్ మంగళవారం ఆమోదం తెలిపిందని సీఎం రేఖా గుప్తాతోపాటు మంత్రి అశిష్ సూద్ మీడియాకు తెలిపారు. పెరిగిపోతున్న విద్యుత్ భారం నుంచి ప్రజల్ని రక్షించేందుకు, సోలార్ వైపు మళ్లించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు ద్వారా ప్రతి ఇంటికి నెలకు 400 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందుతుంది. 2.3 లక్షల ఇండ్లకు దీని ద్వారా లబ్ధి చేకూరనుంది. వచ్చే ఏడాది మార్చి లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.గృహాలకు సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ పథకమైన 'పీఎం సూర్య ఘర్ స్కీం' అమలులో ఉంది. అయితే, దీనిపై ప్రజలు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఇది అంత లాభదాయకంగా లేకపోవడంతో ప్రజలు దీనికి ప్రాధాన్యమివ్వడం లేదు. అందుకే, ఇప్పుడు పూర్తి ఉచితంగా ఇంటింటికీ సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయనున్నారు. గతంలో ఉన్న నిబంధన ప్రకారం.. వీటిని ఏర్పాటు చేసుకుంటే ఐదేళ్ల తర్వాత ప్రభుత్వం ప్రోత్సాహకం అందించేది. ఇప్పుడు ఉచితంగా అందించడంతోపాటు, నిర్వహణ ఖర్చుల్ని కూడా ప్రభుత్వమే భరించనుంది. ఢిల్లీ ప్రభుత్వం అమలు చేయనున్న పథకం ప్రకారం.. ఇంటిపై 3 కిలోవాట్ల సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేస్తారు. దీని కోసం కేంద్ర ప్రభుత్వం రూ.78,000 రాయితీ అందిస్తుంది. ఇప్పుడు మరో రూ.78,000ను రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. అలాగే, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కూడా కొనసాగుతుంది. కొత్త పథకానికి దరఖాస్తు చేసుకునే వారికి రిజిస్ట్రేషన్ ఫీజు కూడా ఉండదు.

## పాకిస్తాన్‌లో మదరస కోసం.. 100 ఏళ్ల క్రితం నాటి ఆలయం ధ్వంసం



**ఇస్లామాబాద్ (వార్త సంధ్య)సెప్టెంబర్ 2.** :
పాకిస్థాన్‌లోని తూర్పు పంజాబ్ ప్రావిన్సులో ఉన్న ఓ వందేళ్ల క్రితం నాటి ఆలయాన్ని ధ్వంసం చేశారు. గత నెలలో జరిగిన ఆ ఘటన గురించి ఓ నివేదిక విడుదలైంది. అయితే సమీపంలో ఉన్న మదరస నిర్మాణం కోసం ఆలయాన్ని కూల్చినట్లు చెబుతున్నారు. 125 ఏళ క్రితం నాటి ఆ ఆలయాన్ని మళ్లీ నిర్మించాలని స్థానిక ప్రజలు, మైనార్టీ సంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఆలయం సమీపంలో జరిగిన ఆక్రమణలను తొలగించాలని వారంతా ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను కోరారు.నిషేధిత తెహ్రీక్ ఇ లబ్బాయిక్ పాకిస్థాన్ గ్రూపు ఆలయాన్ని ధ్వంసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆగస్టు 21వ తేదీన ఈ ఘటన జరిగింది. అయితే ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఆ వందేళ్ల నాటి ఆలయం కూలినట్లు ప్రభుత్వం చెప్పింది. నోరోవాల్‌లోని సిరాజ్ గ్రామంలో దాదాపు వెయ్యి చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఆ ఆలయం ఉన్నది. ఇది లాహోర్‌కు సుమారు 130 కిలోమీటర్ల దూరంలో ఉన్నది హిందూ ఆలయాన్ని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని సీఎం మరియం నవాజ్ షరీఫ్‌ను పాకిస్థాన్ మసిహ మిలిటా పార్టీ కోరింది.

# వాటిని తినొద్దు..

**-నేపాల్ వరద నీటిలో బిహార్‌కు కొట్టుకొస్తున్న చేపలపై ప్రభుత్వం**



**న్యూఢిల్లీ, (వార్త సంధ్య)సెప్టెంబర్ 2.** :
నేపాల్ వరదల కారణంగా బిహార్‌కు మరో ముప్పు వచ్చి పడింది. నేపాల్ వరద నీటి ద్వారా భారీ చేపలు బిహార్ కొట్టుకొస్తున్నాయి. నేపాల్ నుంచి కొట్టుకొస్తున్న చేపలు తిని పలువురు అనారోగ్యం పాలవుతున్నారు. దీంతో ఆ చేపల్ని తినకూడదని బిహార్ ప్రభుత్వం ప్రజలకు ఆదేశించింది. నేపాల్ వరదల కారణంగా బిహార్‌లోని పలు నదుల్లోకి అక్కడి నీరు వచ్చి చేరుతోంది. ఆ నీటితోపాటు నేపాల్ నుంచి కొత్త రకం చేపలు బిహార్ పరిధి నదుల్లో కలుస్తున్నాయి.భారీ సంఖ్యలో ఈ చేపలు కొట్టుకు వస్తున్నాయి. దీంతో కొందరు జాలర్లు, స్థానికులు వీటిని వేటాడి పట్టుకొస్తున్నారు. స్థానిక మార్కెట్లలో విక్రయిస్తున్నారు. వీటిని తిన్న చాలా మంది తీవ్ర అనారోగ్యం పాలవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. నేపాల్ నుంచి వచ్చిన ఈ చేపల్ని తిన్నవారు అనారోగ్యానికి గురవుతున్నారు. వీటిపై అధ్యయనం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆ చేపల్ని తినకూడదని ప్రజలకు సూచించింది. అలాగే, విక్రయాలు కూడా చేయరాదని జాలర్లు, వ్యాపారుల్ని ఆదేశించింది. మనకు తెలియని, నేపాల్ నుంచి వచ్చిన కొత్త రకం చేపలకు దూరంగా ఉండాలని కోరింది. ముఖ్యంగా వరదలు వంటి పరిస్థితులు చక్కబడే వరకు అసలు వాటి జోలికే వెళ్లకూడదని హెచ్చరించింది. దీనికి కారణం ఉంది. అవి నేపాల్‌కు చెందిన చేపలు. మన దగ్గర సా[illegible] దొరకవు. వరద నీటి కారణంగా అవి ఇండియాకు వస్తున్నాయి. ఇలా నదుల్లో ప్రవహించే చేపలు.. వరదలు వంటివి వచ్చినప్పుడు కొత్త ప్రదేశాలకు వెళ్తుంటాయి. అలా, ఇండియా వస్తున్నాయి. ఇలా విపత్తుల సమయంలో అనేక చేపలు, ఇతర జీవులు మరణిస్తుంటాయి. పైగా ఇవి కొన్నిసార్లు మురికి కాల్వల గుండా ప్రయాణిస్తుంటాయి. మురికి నీటి నుంచి రావడం, ఇతర కళేబరాలు, కలుషిత నీటిలో తిరగడం, ఆహారం తీసుకోవడం వల్ల ఈ చేపలు వివిధ రకాల బ్యాక్టీరియా, వైరస్‌లకు నిలయంగా మారుతాయి. అలాంటి చేపల్ని తిన్నవారు అస్వస్థతకు గురవుతారు. అందుకే వాటికి దూరంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది. ముఖ్యంగా మనకు పెద్దగా పరిచయం లేని, కొత్త రకం చేపల్ని తినకూడదని సూచించింది. పొరపాటున తిన్నప్పటికీ.. ఒంటిలో కలిగే అనారోగ్య మార్పుల్ని గుర్తించాలని సూచించింది.

# పాకిస్తాన్ నీచబుద్ధి..

**ఎస్‌సీవో సదస్సులో మోదీ ఫొటో కట్ చేసిన పాక్ ప్రధాని కార్యాలయం**



**న్యూఢిల్లీ, (వార్త సంధ్య)సెప్టెంబర్ 2.** :
పాకిస్తాన్ అంటేనే ఎలాంటి విలువలు లేని దేశం. నీచ బుద్ధికి నిదర్శనం. తాజాగా పాక్ చేసిన పని ఇందుకు మరో ఉదాహరణ. భారత ప్రధాని మోదీతోపాటు పాక్ ప్రధాని షరీఫ్ ఉన్న ఒక గ్రూప్ ఫొటోలో.. మోదీని కట్ చేసి పోస్ట్ చేసింది పాక్ ప్రధాని కార్యాలయం. కిర్గిస్తాన్‌లో జరుగుతున్న ఎస్‌సీవో సదస్సులో భారత ప్రధాని మోదీతోపాటు రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్తోపాటు మొత్తం 10 దేశాల అధినేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం నేతలంతా కలిసి గ్రూప్ ఫొటో తీసుకున్నారు. ఈ ఫొటోల్ని వివిధ దేశాలు తమ ప్రభుత్వ సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టు చేశాయి. అయితే, పాకిస్తాన్ ఇక్కడే కపటబుద్ధి చూపించింది. గ్రూప్ ఫొటోలో మోదీ లేకుండా.. అసలైన ఫొటోను క్రాప్ చేసి పోస్ట్ చేసింది. పాక్ పోస్ట్ చేసిన ఆ ఫొటోలో పుతిన్, జిన్‌పింగ్, షెహబాజ్ షరీఫ్ వంటి నేతలున్నారు. మోదీతోపాటు మరికొందరు నేతలు లేరు. వారు కనిపించిన భాగాన్ని క్రాప్ చేసింది. అది కూడా పాక్ ప్రధాని నేతల మధ్యలో ఉన్నట్లుగా కట్ చేసి, పోస్ట్ చేసింది.ఇండియా, పాక్ మధ్య విబేధాలున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే, ఇలాంటి అంతర్జాతీయ వేదికలపై నేతలు కలుసుకున్నప్పుడు పరస్పరం గౌరవించుకుంటారు. ఆయా దేశాలు, దేశాధినేతలు ఇలాంటి సందర్భాల్లో హుందాగా వ్యవహరిస్తుంటారు. కానీ, పాక్ మాత్రం ఒక అంతర్జాతీయ ఈవెంట్‌ను అల్ప బుద్ధితో తగ్గించేసింది. నేరుగా పాక్ ప్రధాని కార్యాలయమే ఈ పని చేయడం విశేషం. ఒక దేశ ప్రధాని కార్యాలయం వ్యవహరించాల్సిన తీరు ఇది కాదనేది విశ్లేషకుల మాట. మరోవైపు.. మోదీ కూడా తన సోషల్ మీడియా ఖాతాలో దీనికి సంబంధించిన ఫొటోల్ని పంచుకున్నారు. అందులో పాక్ ప్రధాని కూడా ఉన్నారు. అందరితో కూడి ఉన్న ఫొటోలను ఆయన షేర్ చేశారు. ఇది హుందాతనానికి నిదర్శనం. మరోవైపు పాక్ షేర్ చేసిన ఫొటోలపై భారతీయులు ఘాటుగా స్పందిస్తున్నారు. ఆ ఫొటోకు మార్ఫింగ్‌లు చేసి, మన ఇండియన్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారు. ఆ పోస్ట్ కింద కామెంట్లు, మీమ్స్‌తో

# రష్యా సైన్యంలో 51మంది భారతీయులు మృతి

**-విదేశాంగ శాఖ సెక్రటరీ విక్రమ్ మిశ్రీ వెల్లడి**



**న్యూఢిల్లీ, (వార్త సంధ్య)సెప్టెంబర్ 2.** :
రష్యా సైన్యంలోని 51 మంది భారతీయులు మరణించారని విదేశాంగ శాఖ సెక్రటరీ విక్రమ్ మిశ్రీ వెల్లడించారు. మొత్తం 227 మంది రష్యాలో సైన్యంలో చేరగా ఇప్పటివరకూ 139 మంది బయటకు వచ్చేశారని అన్నారు. మిగిలిన వారినీ వెనక్కు తీసుకొచ్చేందుకు రష్యాతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కిర్గిస్థాన్ పర్యటన నేపథ్యంలో సోమవారం మీడియా అడిగిన ప్రశ్నలకు విదేశాంగ శాఖ సెక్రటరీ ఈ వివరాలను వెల్లడించారు. ఈ అంశంలో రష్యాతో వివిధ స్థాయిల్లో చర్చలు జరుగుతున్నాయని మిశ్రీ చెప్పారు. మాస్కోలోని భారతీయ ఎంబసీ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ భారతీయులను వెనక్కు రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. భారతీయులు త్వరగా సైన్యం నుంచి డిశ్చార్జ్ అయ్యేలా రష్యా చర్చలు తీసుకోవాలని కోరినట్టు చెప్పారు. రష్యా-భారత్ వాణిజ్యం గురించి కూడా మిశ్రీ మాట్లాడారు. గతేడాది భారత్‌లో రష్యన్ దిగుమతిదారుల సమావేశంలో అక్కడి సంస్థలు ఉత్సాహంగా పాల్గొన్నాయని చెప్పారు. భారత్ నుంచి దిగుమతులను పెంచేందుకు ఉత్సుకత ప్రదర్శించాయని చెప్పారు. తదుపరి రష్యాలో జరుగనున్న సమావేశంలో భారతీయ ఎగుమతిదారుల ఫోరం సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. ఈ విషయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ సానుకూలంగా స్పందించారని అన్నారు. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ ఇటీవల కిర్గ్ రిపబ్లిక్ దేశ పర్యటనకు వెళ్లారు. ఈ క్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కూడా సమావేశం అయ్యారు. యుద్ధాలకు శాశ్వత ముగింపు పలికేందుకు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## భారత్‌కు మరిన్ని ఎస్-400

# ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థ

**రష్యాతో డీల్ కుదుర్చుకోనున్న భారత్**



**న్యూఢిల్లీ, (వార్త సంధ్య)సెప్టెంబర్ 2.** :
'ఆపరేషన్ సిందూర్'లో సమర్థవంతంగా పనిచేసిన రష్యన్ ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థలకు భారత్ మరోసారి కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వీటి అవసరాలు పెంచుకోవాలని భారత రక్షణశాఖ నిర్ణయించినట్లు సమాచారం. భారత వైమానిక దళం కోసం మరో ఐదు ఎస్-400 వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు జారీచేసిన టెండర్‌కు రష్యా స్పందించినట్లు సమాచారం. ఈ మేరకు 5 కొత్త వ్యవస్థలను భారత్‌కు విక్రయించేందుకు రష్యా అంగీకరించి నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత సైనిక వ్యవస్థలో 'సుదర్శన్'గా పిలుస్తున్న ఎస్-400.. గతేడాది ఆపరేషన్ సిందూర్‌లో అదరగొట్టింది. శత్రువుల వైపు నుంచి వచ్చిన ప్రమాదాలను విజయవంతంగా అడ్డుకోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని భారత రక్షణ వర్గాలు తెలిపాయి. ఎస్-400 పనితీరుకు సంబంధించి పశ్చిమ వైమానిక కమాండ్ అధిపతి ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా గతంలో ఓ పోడ్‌కాస్ట్‌లో కీలక విషయాలు వెల్లడించారు. పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన నిఘా విమానాన్ని 314 కి.మీ. దూరంలో ఎస్-400 కూల్చివేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత దూరంలో భూమి నుంచి ప్రయోగించిన గగనతల రక్షణ క్షిపణి లక్ష్యాన్ని ఛేదించడం అత్యంత అరుదని నాడు రక్షణ రంగంలో చర్చ కూడా జరిగింది. ఎస్-400 అనేది ఒకే మిసైల్ కాదు. ఇందులో అత్యాధునిక రాడార్లు, కమాండ్ వ్యవస్థలు, వివిధ రకాల క్షిపణులు వంటి అనేక భాగాలుంటాయి. వీటిలోని కొన్ని క్షిపణులకు 400 కి.మీ. వరకు లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంటుంది. దీంతో శత్రు విమానాలు భారత గగనతలానికి చేరకముందే వాటిని గుర్తించి ఎదుర్కోగలవు. ఈ కారణంగానే భారత్ తన బహుళస్థాయి వైమానిక రక్షణ వ్యవస్థలో ఎస్-400కు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. 2018లో కుదిరిన తొలి ఒప్పందం ప్రకారం.. భారత్ మొత్తం 5 ఎస్-400 యూనిట్లను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందులో ఇప్పటివరకు 4 యూనిట్లు భారత్‌కు అందాయి. ఇంకో యూనిట్ నవంబర్ నాటికి అందే అవకాశముంది. తాజాగా మరో 5 యూనిట్ల కోసం భారత్ ఆసక్తి చూపుతోందని సమాచారం.

వార్త సంధ్య

# వేసవిలో పచ్చి మామిడి తింటే.. ఆరోగ్య ప్రయోజనాలెన్నో!



ఇంటర్నెట్‌డెస్క్

వేసవిలో పచ్చి మామిడి విరివిగా దొరుకుతుంది. వీటితో సంవత్సరానికి సరిపడా ఆవకాయని పెట్టుకోవచ్చు. లేదా జ్యూస్‌ల్లో ఉపయోగించడమో, ఇతర స్పెషల్ డిషెస్ తయారుచేయడమో చేస్తుంటారు. అలాగే పచ్చిమామిడి ముక్కలపై ఉప్పు, కారం చల్లుకుని యమ్మీగానూ తింటారు. ప్రత్యేకించి వేసవిలో లభించే ఈ పచ్చి మామిడిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మరి ఈ మామిడి వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందామా..!

పచ్చి మామిడిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది హిమోఫిలియా, రక్తహీనత వంటి ప్రమాదాలను తగ్గించడంలో కీలకంగా వ్యవహరిస్తుందని వైద్యులు చెబుతున్నారు.

రక్తం గడ్డ కట్టడాన్ని నిరోధిస్తుంది.

పచ్చి మామిడిలో కెరోటినాయిడ్స్ అధికంగా ఉండటం వల్ల కంటిచూపు మెరుగుపడేలా సహాయపడుతుంది.

వేసవిలో పచ్చి మామిడిని తినడం వల్ల డీహైడ్రేషన్‌కు గురికాకుడా ఉంటారని వైద్యులు సూచిస్తున్నారు.

పచ్చిమామిడి అజీర్తి సమస్యల్ని తగ్గిస్తుంది.

పచ్చిమామిడిలో విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచేందుకు ఎంతగానో దోహదపడతాయి.

# గడువు ముగిసిన గుడ్లను ఇలా గుర్తించండి

ఇంటర్నెట్ డెస్క్

గుడ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి, కానీ గడువు ముగిసిన లేదా పాడైపోయిన గుడ్లను తినడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ జరిగే ప్రమాదం ఉంది. అంతేకాకుండా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి గుడ్లు వాడే ముందు వాటి నాణ్యతను పరీక్షించడం చాలా అవసరం. పాడైపోయిన గుడ్లలో సాల్మొనెల్లా వంటి హానికరమైన బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇవి శరీరంలోకి వెళ్లినప్పుడు కడుపునొప్పి, విరేచనాలు, వాంతులు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కలుగుతాయి. చిన్నపిల్లలు, వృద్ధులకు ఇది మరింత ప్రమాదకరం.

**వికారం, వాంతులు:**

పాడైన గుడ్లు తింటే శరీరంలో విషపదార్థాలు పెరిగి వెంటనే వికారం, వాంతులు, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**జ్వరం, నీరసం:**

బాక్టీరియా ఇన్ఫెక్షన్ పెరిగితే శరీరం దానితో పోరాడేందుకు ఉష్ణోగ్రత పెంచుతుంది. దీంతో జ్వరం వస్తుంది. అలాగే అలసట, నీరసంగా అనిపిస్తుంది.

**రోగనిరోధక శక్తి తగ్గడం:**

గడువు ముగిసిన గుడ్లు తింటే రోగనిరోధక శక్తి బలహీనమవుతుంది. దాంతో చిన్న చిన్న వ్యాధులు కూడా త్వరగా అంటుకుంటాయి.

పాడైన గుడ్డును ఎలా గుర్తించాలి?

గుడ్డును నీళ్లలో వేసి చూడండి. తాజా గుడ్డు పూర్తిగా మునిగిపోతుంది. పాడైపోయిన గుడ్డు నీళ్లపై తేలుతుంది. అటువంటి గుడ్డును ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదు. గుడ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. కానీ వాటి నాణ్యతపై జాగ్రత్త అవసరం. గడువు ముగిసిన గుడ్లు తినకుండా, ముందుగా చెక్ చేసుకోవడం ద్వారా ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు.

# పుచ్చకాయ కొనేటప్పుడు ఈ పొరపాటు అస్సలు చేయకండి!

ఇంటర్నెడ్ డెస్క్



వేసవి కాలం వచ్చిందంటే అందరికీ గుర్తుకు వచ్చే మొదటి పండు పుచ్చకాయ. పుచ్చకాయలో ఎన్నో రకాల విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. నీటి శాతం ఎక్కువగా ఉండే పుచ్చకాయలను తింటే ఎండ వేడిమికి డీహైడ్రేషన్ కాకుండా కాపాడుతుంది. అయితే, మార్కెట్‌కు వెళ్లినప్పుడు వందల కాయల్లో ఏది తీయగా ఉంటుందో, ఏది పాడై పోయిందని కనిపెట్టడం చాలా కష్టం. పుచ్చకాయపైన చూడటానికి ఎర్రగా కనిపించినా, తీరా కోసిన తర్వాత తెల్లగా ఉంటే డబ్బులు వృథా అవుతుంది. అందుకే, పుచ్చకాయ కొనేటప్పుడు ఈ క్రింది విషయాలను తప్పక గమనించండి.


1. మెరుపును చూసి మోసపోకండి. చాలామంది పండు మెరుస్తూ ఉంటే అతి తాజాగా ఉందని అనుకుంటారు. కానీ, పుచ్చకాయ విషయంలో అది తప్పు. బాగా పండిన పుచ్చకాయ మెరుపు లేకుండా ఉంటుంది. కార మెరుస్తోందని అంటే అది ఇంకా పచ్చిగా ఉందని అర్థం.
2. పుచ్చకాయ నేలపై పడి ఉన్నప్పుడు ఒక వైపు సూర్యరశ్మి తగలదు. ఆ భాగాన్ని 'ఫీల్డ్ స్పాట్' అంటారు. ఆ మచ్చ నారింజ–పసుపు రంగులో ఉంటే అది తీయగా ఉందని అర్థం. ఒకవేళ అది తెల్లగా ఉంటే ఆ కాయ ఇంకా పండలేదని అర్థం.
3. పుచ్చకాయ తీసుకునేటప్పుడు ఆకారాన్ని గమనించాలి. పొడవుగా ఉన్నవి మగపండు(మ్థిశ్రీవ). వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది కానీ తీపి తక్కువ. గుండ్రంగా ఉన్నవి ఆడవి(ఖీవమ్థిశ్రీవ). ఇవి చాలా తీయగా ఉంటాయి, మీకు తీపి కావాలంటే గుండ్రటి కాయను తీసుకోండి.
4. ఒకే పరిమాణంలో ఉన్న రెండు కాయలను చేతిలోకి తీసుకున్నప్పుడు, ఏది ఎక్కువ బరువు ఉంటే దాన్ని తీసుకోండి. బరువు ఎక్కువగా ఉంటుందంటే అందులో గుజ్జు, రసం సమృద్ధిగా ఉన్నాయని అర్థం.
5. కాయపైన గోధుమ రంగులో నెట్ లాంటి గీతలు కనిపిస్తే.. ఆ పండును అస్సలు వదలకండి. ఆ గీతలు ఎక్కువగా ఉంటే, ఆ పండు అంత తీయగా ఉంటుందని అర్థం. పిందెగా ఉన్నప్పుడు తేనెటీగలు ఎక్కువగా వాలడం వల్ల ఆ గీతలు ఏర్పడతాయి.
6. పుచ్చకాయకు ఉన్న కాడ పచ్చగా ఉంటే అది చెట్టు నుంచి ముందే కోసేశారని అర్థం. అదే కాడ పూర్తిగా ఎండిపోయి ఉంటే, అది చెట్టు మీద సహజంగా పండిందని, తింటే చాలా రుచిగా ఉంటుందని అర్థం.



వార్త సంధ్య

# రష్మిక నుంచి బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు..

## మైసా రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్




నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇప్పటికే విభిన్నమైన కథలు, పాత్రలను ఎంచుకుంటూ పాన్ ఇండియా స్థాయిలో తన మార్కెట్‌ను మరింత పెంచుకుంటున్న ఈ భామ.. ఇప్పుడు మరో ఆసక్తికరమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రష్మిక ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'మైసా' విడుదల తేదీ ఖరారైంది. 'మైసా' చిత్రాన్ని 2026 నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రష్మిక చేతిలో ఈటె పట్టుకుని, అత్యంత పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించే ఇంటెన్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఇప్పటివరకు గ్లామర్, లవ్, ఫ్యామిలీ, కామెడీ వంటి విభిన్న పాత్రల్లో కనిపించిన రష్మిక.. 'మైసా'లో మాత్రం పూర్తిగా భిన్నమైన అవతార్‌లో కనిపించనుంది. ఇందులో ఆమె గోండ్ గిరిజన మహిళ, తిరుగుబాటుదారిణి పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. పాత్ర కోసం రష్మిక తన లుక్, బాడీ లాంగ్వేజ్‌లోనూ భారీ మార్పులు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. 'మైసా' కథ గిరిజన ప్రాంతాల నేపథ్యంలో సాగుతుందని తెలుస్తోంది. అక్కడి ప్రజల జీవన విధానం, వారి నమ్మకాలు, సమస్యలు, పోరాటం వంటి అంశాలను కథలో చూపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా రష్మిక పాత్ర చుట్టూనే కథనం ఎక్కువగా నడుస్తుందని టాక్. ఈ సినిమాలో రష్మిక ఇప్పటివరకు చేయని యాక్షన్ షేడ్స్‌తో కూడిన పాత్రలో కనిపించనుంది. చేతిలో ఈటె పట్టుకుని కనిపిస్తున్న పోస్టర్ చూస్తే.. సినిమాలో ఆమె పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందో అర్థమవుతోంది. ఈ సినిమా కోసం రష్మిక అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'మైసా'తో రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కొనసాగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అనిల్, అజయ్ సయ్యపురెడ్డి, శ్రీకాంత్ సాతి కలిసి అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. కథకు తగ్గట్టుగా భారీ యాక్షన్ సన్నివేశాలు, గిరిజన నేపథ్యాన్ని ప్రతిబింబించే విజువల్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే రష్మికకు 2026 చివరి రెండు నెలలు మరింత ప్రత్యేకంగా మారనున్నాయి. ఇప్పటికే విజయ్ దేవరకొండతో కలిసి నటిస్తున్న 'రణబలి' చిత్రం అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ తర్వాత కేవలం 42 రోజుల వ్యవధిలోనే 'మైసా' నవంబర్ 27న విడుదల కానుంది.



హాట్ అందాల డోస్ పెంచిన అనుపమా పరమేశ్వరన్,

# 'మారెమ్మ' ట్రైలర్ రిలీజ్..

## మిస్టీరియస్ ఎద్దు మిస్సింగ్‌తో ఊరంతా కలకలం!




మాస్ మహారాజ రవితేజ సోదరుడి తనయుడు మాధవ్ భూపతిరాజు ప్రధాన పాత్రలో తెరకెక్కిన విలేజ్ యాక్షన్ డ్రామా 'మారెమ్మ' ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వచ్చిన టీజర్‌తో సినిమాపై ఆసక్తిని పెంచిన చిత్రబృందం.. ఇప్పుడు ట్రైలర్ ద్వారా కథకు సంబంధించిన మరిన్ని ఆసక్తికర అంశాలను ప్రేక్షకులకు పరిచయం చేసింది. గ్రామీణ నేపథ్యం, దైవ విశ్వాసాలు, మూఢనమ్మకాలు, యాక్షన్ అంశాలను మేళవిస్తూ ఈ సినిమాను తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. కథ విషయానికి వస్తే.. ఓ సంక్షోభంలో చిక్కుకున్న గ్రామస్తులు తమ గ్రామ దేవత మరెమ్మ తల్లిపై నమ్మకం పెట్టుకుంటారు. అయితే అమ్మవారికి సంబంధించిన పవిత్రమైన ఎద్దు అనూహ్యంగా కనిపించకుండా పోవడంతో గ్రామంలో ఒక్కసారిగా భయాందోళనలు మొదలవుతాయి. ఆ ఎద్దు అదృశ్యం కావడం వెనుక ఏదో పెద్ద కారణం ఉందని గ్రామస్తులు భావిస్తారు. ఈ పరిణామాల నేపథ్యంలో యువ కథానాయకుడిపై ఆ ఎద్దును వెతికి తీసుకురావాల్సిన బాధ్యత పడుతుంది. ఎద్దు కోసం అతడు చేసే అన్వేషణ క్రమంలో ఎన్నో ఊహించని పరిణామాలు ఎదురవుతాయి. గ్రామంలో పాతుకుపోయిన నమ్మకాలు, స్థానిక రాజకీయాలు, ఆధిపత్య పోరాటాలు అతడి ప్రయాణాన్ని మరింత ప్రమాదకరంగా మారుస్తాయి. ఈ క్రమంలో హీరో పలు హింసాత్మక సంఘర్షణల్లో చిక్కుకున్నట్లు ట్రైలర్‌లో చూపించారు. అయితే 'మారెమ్మమ్మ' కథలో అసలు మిస్టరీ ఏమిటన్నది మాత్రం ట్రైలర్‌లో పూర్తిగా రివీల్ చేయలేదు. పవిత్రమైన ఎద్దు ఎందుకు కనిపించకుండా పోయింది? దాని వెనుక ఎవరి హస్తం ఉంది? హీరో ఎదుర్కొనే సమస్యలకు, గ్రామ దేవత నమ్మకాలకు ఉన్న సంబంధం ఏమిటి? అనే ప్రశ్నలను అలాగే ఉంచుతూ ట్రైలర్‌ను ఆసక్తికరంగా కట్ చేశారు. ముఖ్యంగా గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తున్నాయి. ఉత్కంఠభరితమైన సన్నివేశాలకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత బలాన్ని చేకూర్చింది. సాధారణ విలేజ్ డ్రామాకు భిన్నంగా దైవ విశ్వాసం, గ్రామీణ ఆచారాలు, మిస్టరీ, యాక్షన్ అంశాలను కలిపి కథను నడిపించినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో దీపా బాలు కథానాయికగా నటించగా.. వికాస్ వశిష్ట, వినోద్ కుమార్, వీఎస్ రూపలక్ష్మి, దయానంద్ రెడ్డి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మయూర్ రెడ్డి బండారు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మంచాల నాగరాజు దర్శకత్వం వహిస్తున్నారు. ట్రైలర్‌తో సినిమాపై మరింత ఆసక్తిని పెంచిన 'మారెమ్మ' సెప్టెంబర్ 10, 2026న థియేటర్లలోకి రానుంది. గ్రామీణ నేపథ్యంలోని మిస్టరీ, యాక్షన్ కథలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ సినిమా ఎలాంటి అనుభూతిని అందిస్తుందో చూడాలి.



### ఫేక్ ఎన్‌కౌంటర్స్ నేపథ్యంలో

# కరీనా - పృథ్వీరాజ్ 'ధైరా'

### ఆకట్టుకుంటున్న ట్రైలర్!




బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్ మరియు టాలెంటెడ్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా క్రైమ్ థ్రిల్లర్ 'దైరా'. ప్రముఖ దర్శకురాలు మేఘనా గుల్జార్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో కరీనా కపూర్ ఖాన్ డీసీపీ అజూని కోహ్లీగా, పృథ్వీరాజ్ సుకుమారన్ డీసీపీ రామన్ కుమార్‌గా ప్రత్యర్థి పోలీసు అధికారులుగా కనిపించనున్నారు. చట్టం వర్సెస్ న్యాయం, నకిలీ ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన రామన్ కుమార్‌పై మరో పోలీసు అధికారి అజూని కోహ్లీ దర్యాప్తు చేసే తీవ్రమైన సన్నివేశాలతో ట్రైలర్ ఎంతో ఆసక్తికరంగా సాగింది. జంగ్లీ పిక్చర్స్ మరియు పెన్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను మేఘనా గుల్జార్ యదార్థ ఘటనల ఆధారిత సీరియస్ డ్రామాగా మలిచారు. సస్పెన్స్ మరియు హై-వోల్టేజ్ డ్రామాతో కూడిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 18న విడుదల కానుండగా, ప్రస్తుతం ఈ ట్రైలర్ సినీ వర్గాల్లో భారీ అంచనాలను పెంచేసింది.

### షాలిని పాండే పేరుతో

# ఫేక్ ఏఐ వీడియో వైరల్..

## తీవ్రంగా స్పందించిన 'అర్జున్ రెడ్డి' హీరోయిన్

సోషల్ మీడియా విస్తృతి పెరుగుతున్న కొద్దీ సెలబ్రిటీలకు సంబంధించిన డీప్‌ఫేక్, ఏఐ జనరేటెడ్ కంటెంట్ కూడా ఆందోళన కలిగించే స్థాయిలో పెరుగుతోంది. ఇప్పటికే పలువురు సినీ తారలు తమ పేరుతో వైరల్ అయిన మార్ఫింగ్ వీడియోలు, ఫేక్ ఫొటోలపై స్పందించిన విషయం తెలిసిందే. తాజాగా 'అర్జున్ రెడ్డి' ఫేమ్ శాలినీ పాండే కూడా డీప్‌ఫేక్ బారిన పడినట్లు వెల్లడించింది. శాలినీ పాండే పేరుతో సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్‌గా మారడంతో ఆమె దీనిపై స్పందించింది. తన పేరుతో చక్కర్లు కొడుతున్న ఆ వీడియో పూర్తిగా నకిలీదని, ఏఐ టెక్నాలజీని ఉపయోగించి రూపొందించారని ఆమె స్పష్టం చేసింది. అందులో కనిపిస్తున్నది తాను కాదని తేల్చి చెప్పింది. టెక్నాలజీని ఉపయోగించి మహిళలను కించపరిచేలా ఇలాంటి ఫేక్ వీడియోలను రూపొందించడం అత్యంత దారుణమని శాలినీ పాండే ఆవేదన వ్యక్తం చేసింది. తన పేరుతో వైరల్ అవుతున్న వీడియోను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపింది. అలాంటి వీడియోలు కనిపించినప్పుడు వాటిని ఇతరులకు పంపించకుండా, డౌన్‌లోడ్ చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని ఆమె కోరింది. వీలైనంత త్వరగా ఆ కంటెంట్‌ను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో రిపోర్ట్ చేయాలని సూచించింది. ఫేక్ కంటెంట్‌ను షేర్ చేయడం వల్ల అది మరింత మందికి చేరే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేసింది. సెలబ్రిటీల ముఖాలను ఉపయోగించి అసలు వ్యక్తులకు సంబంధం లేని వీడియోలు, ఫొటోలను రూపొందించడం ఇటీవలి కాలంలో పెద్ద సమస్యగా మారింది. గతంలో రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్, శ్రుతిహాసన్, టబు, ఐశ్వర్య రాయ్ బచ్చన్ తదితర హీరోయిన్ల పేర్లతోనూ డీప్‌ఫేక్ కంటెంట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాజాగా శాలినీ పాండే ఘటన కూడా అదే కోవలోకి చేరింది. దీంతో సెలబ్రిటీల డిజిటల్ భద్రతపై మరోసారి చర్చ మొదలైంది. ఏఐ టెక్నాలజీని సృజనాత్మకంగా ఉపయోగించడంతో పాటు దుర్వినియోగం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా, షాలినీ పాండే 2017లో విజయ్ దేవరకొండ సరసన నటించిన 'అర్జున్ రెడ్డి' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ చిత్రంలో ఆమె నటన, సహజమైన ఎక్స్‌ప్రెషన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత 'మహానటి', '118', 'జయేష్‌భాయ్ జోర్దార్', 'మహారాజ్' వంటి చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.